# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ సోమవారం, 15 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 48 పేజీలు 08 వెల : 6/-




## మేడారం అభివృద్ధిపై
# దుష్ప్రచారాన్ని మానుకోవాలి

- మేడారం జాతర పనులను పరిశీలించేందుకు బైక్ పై ప్రయాణం
- బైక్ నడిపిన ములుగు ఎస్పి శబరిష్, వెనుక కూర్చున్న మంత్రి సీతక్క
- హెూదాను పక్కనపెట్టి మేడారం జాతర రహదారులను పరిశీలించి పలు సూచనలు చేసిన మంత్రి సీతక్క

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు

మేడారం జాతర పనులతో పాటు అభివృద్ధిపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. కొందరు స్వార్ధ రాజకీయాల కోసం మేడారంపై ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా మేడారంలో జరిగే మహా జాతర నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం మంత్రి సీతక్క పరిశీలించారు. స్థానిక ఎస్పీ శబరీష్‌తో బైక్‌పై తిరుగుతూ పనులను, రహదారులను పర్యవేక్షించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వచ్చే ఏడాది జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. మేడారంలో గద్దెలు మారుస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సందర్శకులు ఇలాంటి దుష్ప్రచారాలను నమ్మొద్దని సూచించారు. ఆదివాసీ బిడ్డగా, వారి జీవితం తెలిసిన వ్యక్తిగా ఆదివాసీ సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకుంటూ పనులు చేస్తున్నామని తెలిపారు. ఈ మహా మేడారం జాతరకు రూ.150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామని చెప్పారు. మేడారంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# స్వయంగా పర్యవేక్షిస్తా

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై సీఎం రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్‌కే అనుకూలమని సర్వేలన్నీ చెబుతున్నాయ్
- అయినా ఉప ఎన్నికను తేలిగ్గా తీసుకోవద్దు.. ఇక్కడ గెలుపుతో గ్రేటర్‌లోనూ బలపడతాం
- భవిష్యత్తుకూ ప్రోత్సాహకంగా ఉంటుంది.. సానుభూతినే నమ్ముకున్న బీఆర్ఎస్
- ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు చాలా అవసరం
- ఇప్పటివరకు బాగా పని చేశారు
- ఇకనుంచి ప్రతిరోజు కీలకమే
- అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసిసి చూసుకుంటుంది
- ముఖ్య నేతలతో సీఎం సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు చాలా అవసరమని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టినా గెలిపించాల్సిన గురుతర బాధ్యత ఇన్చార్జిలపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. ఈ ఉప ఎన్నిక కోసం పార్టీ నాయకత్వం ఇప్పటివరకు చాలా బాగా పని చేసిందని, ఇకపై ప్రతీరోజూ కీలకమని, ఈ ఉప ఎన్నికకు సంబంధించిన అన్ని వ్యవహారాలను తానే స్వయంగా పర్యవేక్షిస్తానని ఆయన వెల్లడించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆదివారం సాయంత్రం తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, పీసీసీ అధ్యక్షుడు గ్రుహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ సాంస్కృతిక విభాగం చైర్మన్ వెన్నెల గద్దర్ తో పాటు పార్టీ డివిజన్ ఇన్చార్జులుగా పనిచేస్తున్న కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్న ఈ సమావేశంలో... ఉప ఎన్నికలో గెలుపునకు అవసరమైన కార్యాచరణపై ముఖ్యమంత్రి, పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. తొలుత డివిజన్ ఇన్‌చార్జుల నుంచి ముఖ్యమంత్రి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రణాళికలను ప్రాథమ్యాల వారీగా వివరించారు. సానుకూల దృక్పథంతో ముందుకెళ్లాలని, పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా, కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్న నమ్మకాన్ని కల్పించాలన్నారు. ఈ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సానుభూతినే నమ్ముకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్ల పాలనలో హైదరాబాద్ అభివృద్ధికి ఆ పార్టీ చేసిందేమీ లేదన్నారు. ఇక హైదరాబాద్ అభివృద్ధిలో బీజేపీకి ఎటువంటి పాత్ర లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇన్‌చార్జులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వ్యక్తి కేంద్రీకృతంగా కాకుండా.. పార్టీ కేంద్రీకృతంగానే ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రచారంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌పై, ఆయన కుటుంబంపై విమర్శలు చేయవద్దని, కేసీఆర్, కేటీఆర్‌లనే లక్ష్యంగా చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికను ప్రభుత్వానికి సంబంధించిన ఎన్నికగా తీసుకోవాలని, పార్టీని గెలిపించాల్సిన గురుతర బాధ్యత ఇన్‌చార్జులపై ఉందన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై తాను ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటానని చెప్పారు. అభ్యర్థి ఎంపిక అధిష్ఠానం పరిధిలో ఉందని సీఎం తెలిపారు. ప్రత్యేక బృందాలు.. అభిప్రాయ సేకరణ చేస్తున్నాయన్నారు.



## హైదరాబాద్‌లో
# కుండపోత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ వ్యాప్తంగా పలు ప్రాంతాల లో వర్షం దంచికొట్టింది. ఆదివారం సాయంత్రం నుంచి భారీ వ ర్షం కురిసింది. గంట వ్యవధిలోనే దాదాపు 12 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాలలో లోతట్టు ప్రాంతాలు, రహదారులు జలమయమయ్యాయి. హై టెక్ సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. గచ్చిబౌలి పరిధి వట్టినాగుల పల్లిలో తీవ్ర విషాదకర ఘటన చో టు చేసుకుంది. భారీ వర్షానికి వ ట్టినాగుల పల్లిలో ఓ ఇంటి గోడ కూలిం ది. ఇద్ద రు మృతిచెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో పు రాతన ఇళ్లలో ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హె చ్చరికలు జారీ చేశారు. భారీ వర్షం ధాటికి హబీబ్‌నగర్‌లోని అఫ్జల్ సాగర్‌లోని మంగారు బస్తీలో ఇద్దరు గల్లంతయ్యారు.

# వెయ్యికి పైగా కాలేజీలు బంద్



- నేటి నుంచి రాష్ట్రంలో ఉన్నత విద్యాసంస్థల నిరవధిక మూసివేత
- ఫార్మసీ, బీఈడీ, ఇంజనీరింగ్ పరీక్షలు వాయిదా
- దసరాలోపు బకాయిలు 1200 కోట్లు ఇస్తేనే విరమణ
- ఉన్నత విద్యా సంస్థల సంఘాల సమాఖ్య చైర్మన్ రమేశ్
- కళాశాలల యాజమాన్యాలతో ముగిసిన చర్చలు
- నేడు నిర్ణయం తీసుకుంటాం: డిప్యూటీ సీఎం భట్టి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఉన్నత విద్యాసంస్థలూ సోమవారం నుంచి నిరవధిక బంద్ పాటించనున్నాయి. పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, లా, మేనేజ్మెంట్, బీఈడీ ప్రైవేటు కాలేజీలన్నీ బంద్ అవుతాయని తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సంఘాల సమాఖ్య (ఫాతీ) ప్రకటించింది. బంద్ గురించి ఫాతీ ఈ నెల 12న ప్రభుత్వానికి నోటీసులు అందించిన సంగతి తెలిసిందే. దీనిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి శనివారం సమాఖ్య ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమై బంద్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. దీనికి వారు.. ఇప్పటివరకూ ఉన్న మొత్తం బకాయిలు రూ.8 వేల కోట్లలో.. ఈ విద్యాసంవత్సరంలో

మిగతా 8లో..

## అధికారంలోకి రాగానే..
# అధికారికంగా విమోచనం

### బిజెపి చీఫ్ ఎన్.రాంచందర్‌రావు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో అధికారంలోకి రాగానే హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని బిజెపి చీఫ్ ఎన్.రాంచందర్‌రావు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపా రు. కేంద్ర సాంస్కృతిక శాఖ అధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. నిజాం నిరంకుశ వైఖరిని ఎదిరిస్తూ ప్రజలు చేసిన పోరాటాలు, రజాకార్ల హింసాకాండ గురించి కళ్ళకు అ ద్దినట్లు ఉన్న పలు ఫొటోలను ప్రదర్శించారు. వీటి గురిం చి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఎంతో ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మజ్లిస్‌కు భయపడి విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు అయినా అధికారికంగా నిర్వహించడం లేదని ఆయన విమర్శించారు. అందరూ మజ్లిస్‌కు భయపడి అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణలో తాము అధికారంలోకి రాగానే అధికారికంగా నిర్వహిస్తామన్నారు. గత రెండేళ్ళుగా కేంద్ర సాంస్కృతిక శాఖ అధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పుడు మూడో సారి నిర్వహించుకోబోతున్నామని ఆయన తెలిపారు. రజాకార్ల హింసాకాండపై ప్రజలు తిరుగుబాటు చేసి సాధించుకున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ప్రసంగిస్తూ తెలంగాణలో అధికారంలోకి రాగానే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 17న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించబోయే విమోచన దినోత్సవానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇంకా కేంద్ర మంత్రులు గజేంద్ర షెకావత్, జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, మహారాష్ట్రకు చెందిన పలువురు మంత్రులు, రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొంటారు. అదే రోజున ఉదయం సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని పార్కులో మాజీ ప్రధాని దివంగత ఎబి వాజ్‌పేయ్ విగ్రహాన్ని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆవిష్కరిస్తారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక ధృఢత్వం

### ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక ధృఢత్వానికి తోడ్పడతాయని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపార.పట్టణంలోని ఎల్లందు క్లబ్బులో ఏరియా వర్క్స్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఎ)ఆధ్వర్యంలో నిర్వహించిన 61వ క్రీడా వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాట్మెంటన్, బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ మొదలగు ఇండోర్ గేమ్ లను ప్రారంభించి,స్వయంగా పలు క్రీడలలో క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని నింపారు.ఈ సందర్భంగా ఏరియా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతిఏటా క్రీడలను నిర్వహించడం జరుగు తుందని తెలిపారు ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని తెలిపారు. క్రీడాకారులు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఏరియా కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ డబ్ల్యూ పిఎస్ అండ్ జిఏ చీఫ్ కోఆర్డినేటర్ ఎస్ శ్యాంసుందర్, సీనియర్ పిఓ, క్రీడల గౌరవ కార్య దర్శి ఎం కార్తీక్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు

## రాజ్యాంగం అమలు కాకుంటే ప్రజలు తిరగబడతారు

### పొరుగు దేశాలు నేర్పే పాఠం ఇదే!
### రాజ్యాంగం గొప్పదైతేనే చాలదు,
### ప్రజల సంతృప్తి కీలకం
### స్టడీ సర్కిల్ లో పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

రాజ్యాంగం బాగుండడమే కాదు దాని అమలు కూడా కీలకమని, ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలకుల పోకడలు ఉంటే తిరుగుబాటు తప్పదని పొరుగుదేశాలైన నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్ లలో జరుగుతున్న సంఘట నలు పాఠం నేర్పుతున్నాయని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన రాజ్యాంగ అధ్యయనం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం మంచిదైతే సరిపోదని అమలు కూడా ముఖ్యమని పొరుగు దేశాల అను భవం తెలుపుతోందన్నారు. అంబేద్కర్ గొప్పతనాన్ని గుర్తిస్తూనే



ప్రజలు ఎందుకు తిరుగుబాట్లు చేస్తారో పాఠాలు నేర్చుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. ఉత్పత్తి, పంపిణీ, వినిమయం సందర్భంగా ప్రజల మధ్య సంబంధాలు, వారి జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి పాలకులు ప్రయత్నాలు చేయకపోతే ఏ దేశంలోనైనా తిరుగుబాట్లు తప్పవని హెచ్చ రించారు. భారత దేశంలో కార్పొరేటీకరణ, మతోన్మాదం, ప్రశ్నించే శక్తులపై నిర్బంధం, స్వతంత్రంగా వ్యవహరిం చాల్సిన రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం పరచడం వంటి రాజ్యాంగ విరుద్ధ ప్రయత్నాలు ముదిరితే దేశ మనుగడ ప్రమాదమేనన్నారు. ప్రకృతి వనరుల సద్వినియోగం, ప్రజల జీవన ప్రమాణాలు, శాస్త్రీయ దృక్పథంతో ఉత్పత్తి, పంపిణీ, వినిమయం జరగాలన్నారు. అవసరం కోసం ఉత్పత్తి, లాభం కోసం ఉత్పత్తి అనేది సమాజంలో అనేక అంశాలతో పాటు రాజ్యాంగంలో జరగాల్సిన సవరణలు ఏమిటన్నది కూడా సూచిస్తుందన్నారు. ప్రజలు చైతన్యం పెంచుకోకపోతే కార్పొరే ట్, మతోన్మాద శక్తులు ఉన్న రాజ్యాంగ విలువలను కూడా ధ్వంసం చేస్తాయన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకో వడం, ఉత్పత్తి సంబంధాలు సక్రమంగా ఉండేలా సవరణలు చేసుకోవడం రెండూ కీలకమేనని తెలిపారు. ఈ స్టడీ సర్కిల్ లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, బూర్గుల అప్ప చారి, దొండపాటి సత్యనారాయణ, కూచిపూడి మురళి, జొన్నలగడ్డ సునీత, బోయినపల్లి వీరబాబు, ఉప్పర శ్రీను, చేపూరి వెంకటేశ్వర్లు, బొప్పాల అజయ్ కుమార్, రమేష్, చలమల అజయ్, కుక్కల కోటేశ్వరరావు, కౌసాని సూర్య ప్రకాష్ రావు, స్వామి, విష్ణువర్ధన్, తేనె వెంకటేశ్వర్లు, నిమ్మల రామారావు, పెద్దప్రోలు కోటేశ్వరరావు, చింతలచెరువు పాపారావు, నల్లగొర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాగం మల్లేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 77వ వార్షికోత్సవాల సందర్భంగా జిల్లాలోని సోమాగూడెం కామ్రేడ్ ఎం కొమురయ్య భవన్ యందు నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జూపాక కొమురయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం దాగం మల్లేష్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 11 నుండి 17 వరకు గ్రామస్థాయి నుండి పట్టణ, మండల కేంద్రాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తూ, సాయుధ పోరాట చరిత్రను, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సెమినార్లు, సదస్సులు, సమావేశాలు నిర్వహించి, నేటి సమాజానికి తెలిసే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 17 ముగింపు సభ హైదరాబాద్, రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ ముగింపు సభకు పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబు లకు వ్యతిరేకం,గా జమీందారు, జాగీర్దాలు, దేశముఖ్, భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిందని, ఈ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య మరణించడం జరిగిందని గుర్తు చేశారు. భువనగిరిలో జరిగిన. ఆంధ్ర మహాసభలో తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి, పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్ లు గెరిల్లా దళాలను ఏర్పాటు చేసి, మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాలను పంచినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ది తెలిపారు. ఈ సాయుధ పోరాటంలో సుమారు 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలను వదిలారన్నారు. ఈపోరాట ఉద్యమస్ఫూర్తితోనే హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో సెప్టెంబర్ 17న విలీనం చేసి, నిజాం నవాబులు వెళ్లిపోవడం జరిగిందని తెలిపారు. నేడు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం హిందూ, ముస్లిం మధ్య జరిగినటువంటి పోరాటమని వక్రీకరిస్తుందని ఆరోపించారు. స్వాతంత్ర్యం కొరకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం కొరకు ఏనాడు బిజెపి గానీ ఆర్ఎస్ఎస్ గాని పోరాటంలో పాల్గొనలేదని, ఆ చరిత్ర వారికి తెలియదన్నారు.ఆనాడు హైదరాబాద్ సంస్థానంతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలు ఉండేవని,ఈనాడు ఆ రాష్ట్రాలు తెలంగాణ సాయుధ పోరాట



విలీన దినోత్సవాన్ని ప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సాయుధ పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను పాఠ్యపుస్తకాలలో చేర్పించి నేటి సమాజానికి తెలిసే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జాడి పోచం, నాయకులు దాగం రాజలింగు, ఎస్ నాగేశ్వరరావు, దుర్గం పోశం దుర్గం సుధాకర్, అటుకేటి సందీప్ కుమార్, గోదారి లింగమూరి, కొల్లూరి నారాయణ, రాజయ్య లు పాల్గొన్నారు.

## సేవాతత్పరత, దయాగుణం ప్రవక్త చూపిన దివ్యమైన మార్గం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**

సేవా తత్పరత, దయాగుణం, తోటి వారికి సహాయం చేయడం ప్రవక్త తీసిన దివ్యమైన మార్గమని మహబూబాబాద్ జిల్లా మైనారిటీ నాయకులు ఎండి. వాహేద్ అన్నారు. ఆదివారం మెహబూబియా మజీద్ ప్రాంగణంలో తేనేటి పాయసం (కిర్ ) పేదలకు వారు అందించారు. ప్రవక్త పుట్టిన నెల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రవక్త మహనీయులు చూపిన దివ్యమైన మార్గాన్ని ప్రతి వ్యక్తి ఆచరించాలని కోరారు. శాంతి, సహనం, విధేయత, క్షమాగుణం, తోటి వారి పట్ల ప్రేమ, అభిమానాలు ఈ లోకానికి అందించిన మహోన్నత మూర్తి ప్రవక్త అని అన్నారు. ప్రతి ఒక్కరు దైవభీతి కలిగి ఉండాలని అన్నారు. ప్రపంచ శాంతి కోసం వారు అనేక పోరాటాలు చేసిన సందర్భాన్ని వారు గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు హారున్, తెలంగాణ ఉద్యమకారులు శాంతన రామరాజు, యాకుపాషా , ఆరిఫ్, కాజా ,అహ్మద్ తదితరులు ఈ తేనేటి పాయసం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు


## మైక్రో బయాలజీలో గోల్డ్ మెడల్ సాధించిన గడియారం అక్షయ



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో నిర్వహించిన గాంధీ ఫార్మేషన్ డే కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి పల్లవి ల రెండవ కుమార్తె డాక్టర్ అక్షయ మైక్రో బయాలజీలో గోల్డ్ మెడల్ సాధించింది. ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, డాక్టర్ అక్షయ గడియారం కు గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసుకుని హౌస్ సర్జన్ చేస్తున్న తన రెండవ కుమార్తె డాక్టర్ గడియారం అక్షయ ఎంబిబిఎస్ రెండో సంవత్సరంలో మైక్రో బయాలజీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం ఆనందంగా ఉందన్నారు. వైద్యురాలిగా నిరుపేద వర్గాలకు సేవ చేయాలనే ఆశతో తన కుమార్తె ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గడియార అక్షయకు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమెను అభినందించారు.

## విద్యుత్ షాక్ తో కూలి మృతి



### మానవత్వం చాటిన యువకులు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణంలోని యాపల్ పాత పోలీస్ స్టేషన్ పరిసరాల్లో చత్తీస్గడ్ నుండి వలస వచ్చిన కూలీ శుక్లాల్ యాదవ్ విద్యుత్ షాక్ తో దుర్మరణం చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా, పార్థివ దేహాన్ని స్వగ్రామానికి తరలించడానికి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, పరిస్థితిని గుర్తించిన యాపల్ హిందూ స్మశాన వాటిక కేకే ఓసి కమిటీ సభ్యులు, స్థానిక యువకులు ముందుకు వచ్చి, మానవత్వాన్ని చాటారు. దాతల సహాయంతో 70,000 రూపాయల విరాళాలను సేకరించి, బాధిత కుటుంబానికి అందజేశారు.

## కార్మికుల సొంతింటి పథకం కొరకు అవిశ్రాంత పోరాటం



- బహిష్కరణ కాదు పోరాటాలకు పిలుపునివ్వాలి
- సొంతింటి అభిప్రాయ ఓటింగ్లో సొంతింటికి జై కొట్టిన కార్మిక వర్గం
- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కల సాకారం అయ్యేంతవరకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అవిశ్రాంతంగా పోరాటాలు నిర్వహిస్తామని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి స్పష్టం చేశారు. సెప్టెంబర్ 11, 12న యూనియన్ ఆధ్వర్యంలో సొంతింటి కళ సాకారం కోసం కార్మికుల అభిప్రాయ సేకరణలో భాగంగా నిర్వహించిన పోలింగ్ పత్రాలను ఆదివారం పట్టణ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమక్షంలో లెక్కించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లా డుతూ,కార్మికుల అభిప్రాయ సేకరణలో బాగంగా చేపట్టిన పోలింగ్ కు సింగరేణి యాజమాన్యం అడుగడుగునా అడ్డంకులు సృష్టించినప్పటికీ కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేశారని వారికి విప్లవాభి వందనాలు తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన ఈ అభిప్రాయ ఓటింగ్లో మెజార్టీ కార్మిక వర్గం సొంతింటికే జై కొట్టారని తెలిపారు. ఏరియాలో నిర్వహించిన పోలింగ్ లో 70 శాతం మంది కార్మికులు ఈ ఓటింగ్లో పాల్గొనగా, 2250 మంది కార్మికులు సొంతింటి కోసం, 133 మంది సింగరేణి క్వార్టర్ కావాలని, ముగ్గురు కార్మికులు రెండు కావాలని ఓటు వేశారని, కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేశారని వారికి విప్లవాభి నందనలు తెలిపారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా కార్మికుల సమస్యలు స్ట్రక్చర్ సమావేశాలతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, తీరా ఎన్నికల్లో గెలిచిన తర్వాత యజమాన్య నిర్వహిస్తున్న స్ట్రక్చర్ సమావేశాల్లో కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా, సమావేశ వివరాలు బహిర్గత పర్చకుండా సమావేశాలను బహిష్కరించడం సిగ్గుచేటు అని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం దాటవేత ధోరణికి గుర్తింపు సంఘం వత్తాసు పలికే భాగంలోనే సమావేశాలను బహిష్కరించారని, దీనితో యాజమాన్యానికి లాభాల వాటా, సమస్యల పరిష్కారానికి గడువు దొరికినట్లు అవుతుందని, యాజమాన్యానికి అనుకూలంగా ఉండటం కొరకే పోరాటాలకు పిలుపునివ్వకుండానే సమావేశాలు బహిష్కరించరారని అనుమాన వ్యక్తం చేశారు.కార్మికులకు 35 శాతం లాభాల వాటా, సొంతింటి కల వంటి ప్రధాన డిమాండ్లను స్ట్రక్చర్ సమావేశాల్లో పరిష్కరిస్తారని ఆశించిన కార్మిక వర్గానికి నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదు నెలలు పూర్తయినప్పటికీ నేటి వరకు సింగరేణికి వచ్చిన లాభాలను, కార్మికులకు లాభాల వాటా ప్రకటించలేదన్నారు. మరో 15 రోజుల్లో దసరా పండుగ ఉన్నప్పటికీ గతంలో దసరా సందర్భంగా కార్మికుల లాభాల వాటా ఇచ్చే ఆనవాయితీ ఉండేదని, ఈ స్ట్రక్చర్ సమావేశాల్లో దసరా పండుగకు ముందు కార్మికులకు లాభాల బాట చెల్లింపు తేదీని ప్రకటిస్తారని కార్మికులు ఆశగా ఎదురు చూస్తే, వారి ఆశలపై గుర్తింపు సంఘం నీళ్లు చల్లిందని మండిపడ్డారు. గుర్తింపు సంఘంగా కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి యాజమాన్యంతో కలిసి నాటకాలు ఆడుతుందని తీవ్రంగా విరుచుకుపడ్డారు. కార్మికుల సమస్యల పరిష్కారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో సాధ్యం కాదని స్పష్టమైందని తెలిపారు. సమస్యల పరిష్కారంపై గుర్తింపు సంఘానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా గతంలో ప్రకటించిన దానికి కట్టుబడి, వెంటనే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని, ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు. నూతన బొగ్గు క్షేత్రాల కేటాయింపు కోసం సింగరేణి సంస్థ టెండర్లు వేయాలని చెప్పిన ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలపై స్పందించకపోవడం సరైంది కాదన్నారు. ఐక్య పోరాటాలకు పిలుపునిస్తామన్న గుర్తింపు సంఘం వెంటనే అన్ని కార్మిక సంఘాలతో సమావేశ తేదీలను తెలిపాలన్నారు. బొగ్గు వేలం పాట టెండర్లు వేయాలని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు రావాల్సిన బకాయిల గురించి స్పందించకపోవడం సరైంది కాదన్నారు. మరో 15 రోజుల్లో దసరా పండుగ ఉన్నందున సంస్థ సాధించిన వాస్తవ లాభాలను యాజమాన్యం ప్రకటించి, లాభాల వాటా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణికి చెల్లించాల్సిన ప్రభుత్వ బకాయిలు చెల్లించాలని, మారు పేర్లు సవరించాలని, కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ నాగరాజు గోపాల్,బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య,అలువాల సంజీవ్,సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, డివైఎఫ్ఐ నాయకులు దేవదాస్, అన్ని గనుల పిట్ కార్యదర్శులు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# బొగ్గు గని ప్రమాద మృతులకు ఎక్స్ గ్రేషియా 25 లక్షలకు పెంపు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

దేశభక్తి బొగ్గు గని కార్మికులు గని ప్రమాదాలలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు చెల్లించే ఎక్స్ గ్రేషియా 15 లక్షల రూపాయల నుండి 25 లక్షల రూపాయల పెంపునకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, జేబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు ఆదివారం ప్రకటనలో తెలిపారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అధ్యక్షతన డిసెంబర్ 17, 2024న న్యూఢిల్లీలో నిర్వహించిన బొగ్గు గనుల భద్రత స్టాండింగ్ కమిటీ 49వ సమావేశంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) జాతీయ నాయకులు, కొత్తకాపు లక్ష్మారెడ్డి ఎక్స్ గ్రేషియా పెంపునకు ప్రతిపాదించి వెంటనే



సేఫ్టీ ఆన్ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింద న్నారు. బొగ్గు తవ్వకం సహజంగానే ప్రమాద కరమైందని, బొగ్గు ఉత్పత్తి ప్రతి సంవత్సరం పెరుగుతున్న కొద్దీ కార్మికులలో ఆందోళన, ఒత్తిడి మరింతగా పెరుగుతున్నాయని తెలిపారు. కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా సమగ్ర స్వల్ప కాలిక, దీర్ఘకాలిక భద్రతా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గనులలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సరైన మద్దతు అందించడానికి ప్రస్తుతం ఉన్న ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని 15 లక్షల నుండి 50 లక్షల వరకు పెంచాలని సమావేశంలో డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న బొగ్గు సంస్థలలో పరిహార విధానాలు ఒకే మాదిరిగా వర్తింపచేయాలని సైతం కోరారు. ఎన్ఎల్సిఐఎల్ లో జరిగిన ప్రమాదంలో మరణించిన 3గురు ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల పరిహారం సైతం ఇవ్వబడలేదని, సింగరేణిలో మాత్రం కేవలం 10 లక్షలు మాత్రమే అందించారని ఉదహరించారు. ఇలాంటి అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అనంతరం నిరంతర అవిశ్రాంతమైన పోరాట ఫలితంగానే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని 15 లక్షల నుండి 25 లక్షలకు పెంచినందుకు హర్షం వ్యక్తం చేశారు.సింగరేణిలో సైతం దీనిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ బ్యాంక్ ఖాతా కలిగిన ప్రతి ఉద్యోగికి ఉచితంగా ఒక కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని కోల్ ఇండియాలో అమలు చేయించడం సైతం అఖిల భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ (ఏబికేఎంఎస్-బిఎంఎస్) చేసిన దీర్ఘకాలిక పోరాటానికి లభించిన సత్ఫలితమేనని తెలిపారు. ఈకార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు డొనికెల రమేష్, ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.

## కమ్మ సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

కమ్మ సేవా సమితి మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని సంఘం గౌరవ అధ్యక్షుడు కొల్లి విష్ణువర్ధన్ రావు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా గంగవరపు శ్రీహరి, ప్రధాన కార్యదర్శిగా కోగంటి విశ్వేశ్వరరావు, కోశాదికారిగా గద్దె శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వడ్డే వినయ్ కుమార్, గంగవరపు వెంకటేశ్వర్లు, వెనిగళ్ళ శ్రీనివాస్ రావు, బోతనపల్లి కృష్ణమూర్తి, గంగినేని నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

## విద్యార్థినేత ఎరవెల్లి జగన్‌ను వరించిన మోక్షగుండం విశ్వశేరయ్య ఎక్సెలెన్స్ అవార్డ్ 2025

**హర్షం వ్యక్తం చేసిన ఎరవెల్లి జగన్..**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

జాతీయ ఇంజనీరింగ్ దినోత్సవం సందర్భంగా, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సేవలు అందిస్తున్న ప్రముఖ జే ఎన్ టి యు హెచ్ విద్యార్థినేత ఎరవెల్లి జగన్ కు ప్రతిష్టాత్మక మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎక్సెలెన్స్ అవార్డ్ -2025 ను ప్రధానం చేశారు. ఆదివారం ఆక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాద్ లో నిర్వహించిన ఇంజనీరింగ్ డే దినోత్సవ వేడుకల్లో ఎరవెల్లి జగన్ కు- భారతరత్న, మొట్ట మొదటి భారతదేశం ఇంజనీర్ - మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎక్సెలెన్స్ అవార్డ్-2025 ను అందజేశారు.ఆక్ట్ ఫౌండేషన్ ఛైర్మెన్ మూర్తి మాట్లాడుతూ,గత దశాబ్ద కాలంగా ఇంజనీరింగ్ విద్యార్థి నేతగా ఎరవెల్లి జగన్ డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్, స్టూడెంట్ జేఏసీ ను స్థాపించి, డిప్లొమా,పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు .తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సైతం కరోనా కష్ట కాలంలో దాతల సహాయంతో ఎంతో మందికి నిత్యావసర సరుకులు అందజేశారని అన్నారు. 2016- 17 సంవత్సరంలో పూణేలో జరిగిన ఇండియన్ స్టూడెంట్ పార్లమెంట్ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర విద్యార్థి ప్రతి నిధిగా హాజరై విద్యార్థుల సమస్యల పట్ల జాతీయ స్థాయిలో మాట్లాడినట్లు తెలిపారు. వీరి సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డా. బి. ఆర్ అంబేద్కర్ స్మారక ప్రతిభ పుర స్కార్ అవార్డ్ ను అందించిందని, హెచ్ఎంటీవీ సైతం విద్యార్థి నేతగా గుర్తించి ఇచ్చిన అవార్డ్, ట్రూ టీచర్స్ కోయలేషన్ రాష్ట్ర ఉత్తమ విద్యార్థి నాయకునిగా అందించిన అవార్డులను గుర్తు చేశారు.నిరంతరం విద్యార్థి నేతగా కళాశాలల్లో,విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎరవెల్లి జగన్ అవార్డులకే వన్నె తీసుకొస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారతదేశం లెఫ్టినెంట్ కల్నల్ డా.కమలాకర్, మిసెస్ ఇండియా డా.శోభా, రామ్ దేవ్ రావ్ హాస్పిటల్స్ సిఈవో డా.యోబు తదితరులు పాల్గొన్నారు...

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఎందుకు విడుదల చేయరు..?

**ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల బందు కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు**

**ఏఐపీఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు బోడ అనిల్**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాందేవ్వాడలోని జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బోడ అనిల్ మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు సోమవారం తలపెట్టిన బంద్ కార్యక్రమానికి ఏఐపీఎస్యు విద్యార్థి సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయకపోతే, ప్రైవేట్ యజమాన్యాలతో కలసి విద్యార్థి ఉద్యమాలు తీవ్ర రూపం దాల్చుతాయని హెచ్చరించారు. పేద విద్యార్థులు తమ చదువులు పూర్తి చేసి పై చదువులకు వెళ్లాలంటే ప్రైవేట్ కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, కనీసం విడతలవారీగా అయినా బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిని ఇప్పటికీ నియమించకపోవడం సిగ్గుచేటు అని బొడ అనిల్ అన్నారు. నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేసి విద్యార్థులు కళాశాల యాజమాన్యాల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి మంత్రుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కె. సందీప్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ సింగ్ ఠాగూర్, నాయకులు తిరుపతి, శివ, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని మందమర్రి, క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపల్ అధికారులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకులు, ఇతర పనులను వేగవంతం చేయాలని, మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి, డంపింగ్ యార్డ్ కు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ప్రతి ఇంటికి నిరంతరంగా త్రాగునీటిని సరఫరా చేసేలా పనులను పర్యవేక్షించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. వార్డులలో వీధి దీపాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీ హాస్టల్‌పై బీఆర్ఎస్ ఆకతాయిల దాడి

**కాంగ్రెస్ యువ నాయకుడు శివ చౌదరి..**

**కార్పొరేటర్లు ఈ ఘటనలపై ఎందుకు స్పందించడం లేదు?**

**తమ పరిధిలోనే విద్యార్థులు, యువతులపై దాడులు జరిగినా మౌనంగా ఎందుకు కూర్చున్నారు ?**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నం.3లోని ఓ హాస్టల్‌పై బీఆర్ఎస్ విద్యార్థి విభాగానికి చెందిన ఆకతాయిల దాడి కలకలం రేపింది. శనివారం అర్ధరాత్రి మద్యం మత్తులో బాలాజీనగర్ డివిజన్ బీఆర్ఎస్వీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అలియాస్ అన్నవరం గ్యాంగ్ హాస్టల్‌లోకి చొరబడి తలుపులు పగులగొట్టి, అద్దాలను ధ్వంసం చేసినట్లు సమాచారం. విద్యార్థులపై దాడి చేయడంతో వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై కాంగ్రెస్ యువ నాయకుడు శివ చౌదరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం హాస్టల్‌ను సందర్శించి బాధితులను పరామర్శించిన ఆయన మాట్లాడుతూ చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులు చేయడం అనాగరికం. విద్యార్థుల భద్రతకు ముప్పు కలిగించేలా ప్రవర్తించడం అసహ్యన్నారు. కార్పొరేటర్లపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. తమ పరిధిలోనే యువతులపై దాడులు జరిగినా ఎందుకు స్పందించడం లేదు? మౌనంగా ఎందుకు కూర్చున్నారని నిలదీశారు. ఈ దాడి విషయాన్ని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ప్రజల భద్రత కోసం



కృషి చేసే బండి రమేష్ ఇలాంటి ఆకతాయి దాడులను ఉపేక్షించరని శివ చౌదరి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఆకతాయిల దౌర్జన్యాన్ని కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యం : బండి రమేష్



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని టిపిసిసి ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలనగర్ డివిజన్ దిల్ కుష్ నగర్ లో ఆయన స్థానిక నాయకులతో కలిసి పెద్దఎత్తున పాదయాత్ర నిర్వహించారు. స్థానికులు ప్రస్తావించిన ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అక్కడికక్కడే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడారు. వీధి దీపాలు, రహదారులు వరదనీటి పారుదల కాలువ నిర్మాణం వంటి పనులను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వీటితోపాటు స్థానికంగా రాత్రిపూట కొంతమంది పోకిరిగాళ్లతో శాంతిభద్రత సమస్య తలెత్తుందన్న విషయమై రమేష్ , జిహెచ్ఎంసి అధికారులతో, అటుపోలీస్ అధికారులతో మాట్లాడారు. వెంటనే ఆయా సమస్యల పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యకు పూర్తిగా పరిష్కారం లభించే వరకు తను బస్తీల్లో పర్యటిస్తూనే ఉంటానని, ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఏస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవా దళ్ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## పిడుగుపాటుతో ధ్వంసమైన ఎలక్ట్రికల్ సామాగ్రి





**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

గత రెండు రోజులుగా పట్టణంలో రాత్రి వేళలో ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షం మూలంగా పిడుగుపాటుకు గురై విలువైన విద్యుత్ పరికరాలు కాలి పోయిన ఘటన పట్టణంలోని ప్రాణహిత కాలనీ (షిర్కే)లో చోటు చేసుకుంది. శనివారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పట్టణంలోని ప్రాణహిత కాలనీలో భారీ శబ్దంతో పిడుగుపడింది. కాలనీ లోని 3, 4, నెంబర్ల బ్లాక్ ల మధ్యలో నున్న చెట్టుకు పిడుగు పడటంతో రెండు బ్లాక్ ల పరిధిలోని 16 మంది సింగరేణి కార్మికుల ఇండ్లలోని విలువైన ఎలక్ట్రికల్ పరికరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.రాత్రి భారీ వర్షం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవగా, ఒక్క సారిగా పిడుగు పడటంతో ఏమి జరిగిందోనని కాలనీ వాసులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఒకవైపు భారీ వర్షం, దీనికి తోడు పిడుగు పడటంతో ఒక్క సారిగా రెండు బ్లాక్ ల ఇండ్ల నుండి మంటలు చెలరేగి పొగలు రావడం, విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో కార్మిక కుటుంబాల సభ్యులు బిక్కుబిక్కుమంటు చిమ్మ చీకట్లో మగ్గాల్సి వచ్చిందని కాలనీ వాసులు వాపోయారు. పిడుగుపాటుతో కార్మిక నివాసాల్లోని విలువైన టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్లు, సెటప్ బాక్స్ లు, ఏసీలు వంటి విలువైన ఎలక్ట్రికల్ పరికరాలు ధ్వంసమయ్యి, లక్షలాది రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనప్పటికీ ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.కార్మిక కాలనీలో ఏపుగా పెరిగిన చెట్లను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. చెట్లు పెరగడంతో చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగులుతున్నాయని, దీంతో తరచూ విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాల మూలంగా చెట్లపై పిడుగులు పడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కార్మిక కుటుంబాల సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కార్మికుల వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం విద్యుత్ తీగలు, పరికరాలు ఉన్న సమీపంలోని చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించాలని పలువురు కాలనీ వాసులు కోరుతున్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com


జనరల్ న్యూస్
GENERAL NEWS

సోమవారం,
15-09-2025



## "ఖబడ్దార్ అరవింద్....తప్పుడు మాటలతో ప్రజలను మభ్యపెట్టకు"

- కాంగ్రెస్‌పై తప్పుడు మాటలు మాట్లాడితే గ్రామగ్రామాన తరిమి కొడతాం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి వార్నింగ్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తప్పుడు మాటలతో ప్రజలను మభ్యపెడితే ఖబర్దార్ అని ఎంపీ అరవింద్ కు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. వేల్పూర్ మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి వేల్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డితో కలిసి విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎంపీ అరవింద్, స్థానిక శాసనసభ్యుడు ప్రశాంత్ రెడ్డి అబద్ధపు మాటలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అందులో మొదటగా స్థానిక పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ఇటీవల బోధన్ లో జరిగిన సంఘటన ఉగ్రవాది అక్కడ కనిపిస్తే కాంగ్రెస్ పార్టీకి దానికి ముడి వేయడం జరిగిందని, ఇది అరవింద్ పిచ్చి పట్టిన స్థితికి కారణమని, మొదటిసారి గెలిచిన అరవింద్ ఏదో పిచ్చోడిలా మాట్లాడితే రెండోసారి గెలిచిన తర్వాత నిశ్శబ్దంగా ఉన్నాడు అనుకుంటే వాతావరణంలో వస్తున్న మార్పులాగా అప్పుడప్పుడు జిల్లాకు వచ్చి సంబంధం లేకుండా ఏదో మాట్లాడాలనే రీతిలో పిచ్చికూతలు కూస్తూ దేశంలో ఎక్కడ ఏం జరిగినా కాంగ్రెస్ పార్టీకి, ముస్లింలకు, ఎంఐఎంకు ముడి వేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ దాడులకు సిద్ధంగా ఉంటే ఇప్పటికే బీజేపీ నాయకుల పై ఎన్నో దాడులు జరిగేవని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజే చట్టం విషయంలో ఎవరి పని వారు చేయాలని ఎవరి పై దాడికి పాల్పడకూడదని చెప్పడం జరిగిందన్నారు. అందుకే కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర అభివృద్ధి పై తప్ప బిజెపి, టీఆర్ఎస్ నాయకులు చేస్తున్న కుతంత్రాలపై ఆలోచించడం లేదని ఆయన అన్నారు.

### పదేళ్లు మంత్రిగా ఉన్న ప్రశాంత్ రెడ్డికి తెలిసినప్పటికీ బీజేపీకి వత్తాసు

మరో పక్క స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి యూరియా కొరతపై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా సరఫరా చేయడంలో విఫలమైందని చెప్పడం తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎందుకంటే 10 సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన ప్రశాంత్ రెడ్డి యూరియా కేంద్రం నుంచి సరఫరా అవుతుందని తెలిసి కూడా కేంద్రం నుంచి బిజెపి తెలంగాణ రాష్ట్రానికి యూరియా సరఫరా తక్కువ చేసిందని మాట్లాడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా అందించడం లేదని చెప్పడం బిజెపికి మద్దతు తెలపడం లాంటిదే అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి యూరియా వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్ మార్కెట్లో దానిని విక్రయిస్తే అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంగా పరిగణించాలని అంతేకానీ కేంద్రం నుంచి యూరియా రాకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేయడం ప్రశాంత్ రెడ్డి బిజెపికి వత్తాసు పలకడమే అని ఆయన అన్నారు. ఒకపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీలో ఉంటూ రాష్ట్రానికి యూరియా పంపించాలని కేంద్ర మంత్రులను కలుస్తున్నారని ఆయన కూడా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వివక్ష చూపుతూ తెలంగాణకు యూరియాను తక్కువ సరఫరా చేస్తూ పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు ఎక్కువ పంపుతున్నారని, దీనిపై కేంద్రంపై కొట్లాడాలని, రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు దద్దమ్మల్లాగా చూస్తున్నారు తప్ప రాష్ట్రానికి యూరియాను తీసుకు రావడం లేదు అని దుయ్యబట్టారు . కేటీఆర్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియాను సరఫరం చేయడంలో విఫలం అయ్యాయని మేము ఓటు వేయడం లేదని కల్లబొల్లి మాటలు చెప్పి తప్పించుకున్నాడని, కానీ కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి మేము మీ ఓటు వేయాలంటే మా రాష్ట్రానికి యూరియా పంపించాలని డిమాండ్ చేయలేదని, ఇది కేవలం బిజెపికి పరోక్షంగా మద్దతు తెలపడానికి చేసిన కుట్ర అని, మరొకసారి యూరియా కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే టిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా స్థానిక ఎంపీ అరవింద్ వాస్తవాలకు భిన్నంగా కేవలం మతపరమైన విభేదాలు సృష్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై అడ్డగోలు విమర్శలు చేస్తే గ్రామ గ్రామాన మిమ్మల్ని మీ బిజెపి నాయకులను తరిమి కొడతామని మానాల మోహన్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, బీసీ మండల్ ప్రెసిడెంట్ రమణ, కిషన్ సెల్ మండల ప్రెసిడెంట్ రవి, భగవాన్ దాస్, సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్ మహేందర్, రమేష్, మల్లయ్య, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు రాజేశ్వర్, జేమ్స్, గంగారెడ్డి, రాజేందర్,కిరణ్ గౌడ్, జంగన్న, రమేష్, మైలారం గంగారెడ్డి, జంగన్న, మైపాల్, యూత్ కాంగ్రెస్ సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్లో ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ వేడుకలు..

ముస్లిం సోదరులతో ప్రత్యేక ప్రార్థన లో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

మహమ్మద్ ప్రవక్త జన్మించిన రోజు ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు ఫారూఖ్, ఖలీమ్, షేక్ అలీ, అలీమ్, సాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించి, ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా, సంగమేష్, అగ్రవాసు, కైసర్, దుర్గేష్, మహేష్, బషీర్, సుధాకర్, నాగరాజు, సుమీర్, మౌలానా, సైబష్, ముస్లిం సోదరులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈద్ ఏ మిలాద్ ఉన్ నబీ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు..

అల్లా కృప అందరిపై ఉండి సుఖసంతోషాలతో ఉండాలి...



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బోయిన్ పల్లి లోని బడే మసీద్ వద్ద ఈద్ ఏ మిలాద్ ఉన్ నబీ ఉత్సవాల్లో పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు అల్లా కృప అందరిపై ఉండి సుఖసంతోషాలతో జీవించాలని మహమ్మద్ ప్రవక్త బోధనలు అనుసరిస్తూ అనుకున్న లక్ష్యాన్ని చేరాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మక్కాల నర్సింగరావు, మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ మిరాజ్.. జనరల్ సెక్రెటరీ హరినాథ్.. మసీద్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## ప్రైవేట్ కళాశాల బంద్‌కు ఏఐఎస్ఎఫ్ మద్దతు

- లక్షలాది మంది విద్యార్థుల చదువులతో ప్రభుత్వం చెలగాటం
- వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 ( సోమవారం) నుంచి ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలలు చేస్తున్న నిరవధిక బంద్ కు ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదలపై నిర్లక్ష్యం చేస్తూ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చాక వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్త ఉన్న ఫీజు బకాయిలు ఎందుకు విడుదల చేయడం లేదో సమాధానం చెప్పాలని, రాష్ట్రం అప్పుల్లో ఉన్నా సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీలు అమలు చేస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన 8000 వేల కోట్ల ఫీజు బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలకు, మంత్రులు హెలికాప్టర్లో తిరగడానికి, పక్క రాష్ట్రాల్లో పత్రిక ప్రకటనలు ఇవ్వడానికి ఉన్న నిధులు విద్యార్థుల ఉన్నత చదువులకు ఆసరాగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి నిధులు ఇవ్వకుండా నేడు కళాశాలలు బంద్ చేసే పరిస్థితి ప్రభుత్వమే తీసుకొచ్చిందని, కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులకు పూర్తిగా ఆటంకం కలుగుతుందని, కనీసం ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి పెట్టకుండా ఫీజు బకాయిల విడుదలలో నిర్లక్ష్యం చేయడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు నేడు రాష్ట్రంలో ఫీజు బకాయిల విడుదల లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటు ప్రైవేట్ కళాశాలలు సైతం ఫీజు బకాయిల విడుదల లేక కళాశాలల నిర్వహణ చేయలేక, సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితిలో యాజమాన్యాలు ఉన్నాయని, సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలను విడుదల వైఫల్యం చెందడానీ, ప్రభుత్వం వెంటనే కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని రఘురాం డిమాండ్ చేశారు.

## ఎంపీ వంశీ కృషితోనే వందే భారత్ రైలు హాల్టింగ్

దళితరత్న కాంగ్రెస్ నాయకులు తుంగపిండి రాజేష్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జిల్లా ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పరిచేందుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విశేష కృషి చేస్తున్నారని ఆయన కృషితోనే మంచిర్యాల రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలుకు హాల్టింగ్ సౌకర్యం కలిగిందని దళిత రత్న,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుంగపిండి రాజేష్ కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజల రవాణా తొలగించేందుకు రైల్వే శాఖ నుండి అనేక రైళ్ల నిలుపుదలకు పార్లమెంట్లో, పార్లమెంటు బయట ఎంపి గడ్డం వంశీకృష్ణ తన గళం వినిపిస్తున్నారన్నారు.వందే భారత్ రైలు నిలుపుదలతో ఈ ప్రాంతంలో వ్యాపారం,రవాణా సౌకర్యం మెరుగు పడుతుందని జిల్లా ప్రజలు రైల్వే రవాణాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఫోటో గ్రాఫర్ లు ఏఐ టెక్నాలజీని నేర్చుకోవాలి




టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

ఫోటోగ్రాఫర్ లు వీడియో గ్రాఫర్ లు ఏఐ టెక్నాలజీ ని నేర్చుకోవాలని ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ హుస్సేన్ అన్నారు.ఆదివారం బోధన్ పట్టణంలో స్థానిక ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. పెరిగుతున్న సాంకేతిక పరిజ్ఞానం ప్రకారం నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎడిట్ పాయింట్ రమేష్ ఏఐ టెక్నాలజీ పై పవర్ ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకట నారాయణ, సీఐ విజయ్ బాబు, ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి, బోధన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఫెరోజ్,సెక్రెటరీ సిమెన్స్, కోశాధికారి సృజన్, జాయింట్ సెక్రటరీ రాజశేఖర్, రాము,నర్సింగ్,సోమ శంకర్ వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సౌమ్య ఫ్లెక్సి ప్రింటింగ్ షాప్‌ను ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్..

కార్యక్రమం లో పాల్గొన్న జీవీఆర్, దేశాల్



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ లోని ఓల్డ్ శివాలయం ఎదురుగా స్వతంత్ర టీవీ చంద్రకాంత్ సౌమ్య ఫ్లెక్సి ప్రింటింగ్ షాప్ ను టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి,కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, గొట్టుముక్కల దేశాల్ , రమేష్ , మేకల సుదర్శన్, వలకొండ ప్రభాకర్ రావు, ఉదయగిరి శ్రీనివాస్ లు, ఆనంద్ రావు, సతీష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలి

చేనేత కార్మికుల ప్రాణాలు కాపాడండి

పుట్టపాక పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు గజం సత్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామం చేనేత కార్మికులు తీసుకున్న రుణాలు వెంటనే మాఫీ చేయాలి అర్హత కలిగిన చేనేత కార్మికులు వెంటనే కొత్త జియో ట్యాగ్ వెయ్యాలి జియో ట్యాగ్ వేసి ట్రిప్ట అర్హులుగా గుర్తించాలి నేతన్న పథకాన్ని వెంటనే అమలు చేయాలి చేనేత కార్మికుల వద్ద నిలువ ఉన్న చేనేత వస్త్రాలను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి. చేనేత భరోసాని వెంటనే అమలు చేయాలి. చేనేత కాదు 50 సంవత్సరాల నిండిన చేనేత కార్మికులకు వెంటనే చేనేత పెన్షన్ 4000 రూపాయలు అమలు చేయాలి. చేనేత సహకార సంఘాలని ఎలక్షన్లు వెంటనే నిర్వహించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసిన పుట్టపాక కుల సంఘం అధ్యక్షులు గజం సత్యనారాయణ

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని పాఠ్యాంశంలో చేర్చాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని పాఠ్యాంశంలో చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ సాయుధ పోరాట విలీన దినోత్సవాన్ని సిపిఐ నగర్ కార్యదర్శి వై. ఓమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని తెలంగాణ ప్రభుత్వం పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరుతున్నామన్నారు. 77వ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా ఈనెల 11 నుంచి 16 వరకు గ్రామ, మండల కేంద్రాల్లో పార్టీ జెండాలు ఎగురవేసి, సభలు నిర్వహిస్తూ తెలంగాణ సాయిధ రైతంగ పోరాట విలీన దినోత్సవ చరిత్రను ప్రజలకు వివరించాలని సెప్టెంబర్ 17న జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజలకు వివరించాలని కోరారు. నాడు నైజాంకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మాక్దూమ్ మహినుద్దీన్, ఆరుట్ల కమల రామచంద్రారెడ్డి, బొమ్మ గాని ధర్మభిక్షం, రాజ్ బహుదూర్ గౌర్, దొడ్డి కొమురయ్య, షేక్ బందగి, చాకలి ఐలమ్మలు భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం వీరోచిత పోరాటాలు చేశారని, 4500ల మంది కమ్యూనిస్టుల ప్రాణ త్యాగంతోటే తెలంగాణ ప్రాంతంలో 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని, 3500 గ్రామాలు వెట్టి చాకిరి నుండి విముక్తి పొందాలని అన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 17న నిజాం నవాబ్ భారత్




లో విలీనం చేయడం జరిగిందని అన్నారు ప్రస్తుతం బిజెపి సాయిధ పోరాట చరిత్రను హిందు, ముస్లిం పోరాటంగా వక్రీకరిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ సాయుధ రైతంగ పోరాట విలీన దినోత్సవంను అధికారికంగా జరపడంతో పాటు ఇట్టి చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు బి. రఘురాం, రంజిత్, నగర నాయకులు సక్కి. సురేష్, అనిల్, దేవేందర్, సాయమ్మ గంగామణి, ఫిరోజ్, భాను, శుభోదు, కుశాల్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
15-09-2025


## స్టడీ టూర్ కు వెళ్లిన రైతులు




టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్టడీ టూర్ కు వెళ్లారు. మహారాష్ట్రలోని నాందేడ్, సాంగ్లీ మార్కెట్లను సందర్శించడంతో పాటు రైతులు సాగు చేస్తున్న పంటల, విక్రయాలు చేసుకునే విధానం పై ఆధ్యయనం చేస్తారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేటెడ్ గంగా శంకర్, బోధన్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## "ఇద్దరు ఇందూరు కవులకు అవార్డులు"

### చందన్ రావు, కాసర్ల నరేశ్ రావులకు జాతీయ సాహిత్య పురస్కారాలు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కల్చరల్





నిజామాబాద్ జిల్లా కేంద్రములో దశాబ్దాలుగా సాహితీ రంగంలో విశేష సృజనాత్మక సేవలందిస్తున్నందుకు గాను ప్రముఖ కవులు వి. పి. చందన్ రావు, డాక్టర్ కాసర్ల నరేశ్ రావుకు వసుంధర విజ్ఞాన వికాస మండలి, వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ వారు వి. పి. చందన్ రావుకు డా.సి.నా.రె. జాతీయ సాహిత్య పురస్కారాన్ని, డాక్టర్ కాసర్ల నరేశ్ రావుకు కాళోజీ జాతీయ సాహిత్య పురస్కారాన్ని ఈనెల 22న రాష్ట్ర రాజధానిలోని రవీంద్ర భారతి వేదికపై ఘనంగా సన్మానించాడానికి నిర్ణయించి ఆహ్వానం పంపించారు. ఇద్దరు కవులు వి. పి. చందన్ రావు, డాక్టర్ కాసర్ల నరేశ్ రావు లకు నిజామాబాద్ నగర సాహితీ సంస్థల పక్షాన పలువురు ప్రముఖులు అభినందించారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–



పట్టణంలోని యాపల్ ఏరియా సమీపంలో నివాసం ఉంటూ, కూలీ పనులకోసం ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుండి వచ్చిన సుకులాల్ యాదవ్ (31) అనే కూలీ ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై, మరణించారు. పట్టణ అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం, ఛత్తీస్గఢ్కు చెందిన సుకులాల్ యాదవ్, గత నాలుగు సంవత్సరాలుగా పట్టణంలో మేస్త్రి పని చేసుకుంటూ, జీవనం సాగిస్తున్నారు. ఆదివారం ఉదయం సుకులాల్ యాదవ్ పనికి వెళ్ళడానికి సిద్ధమవుతూ, భోజనం చేస్తుండగా, కూలర్ ఆన్ చేద్దామని ప్రయత్నించారు. ఆ సమయంలో కూలర్ స్విచ్ ఆన్ చేయగానే, అతనికి విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై, అతనిని సమీపంలో గల ప్రథమ చికిత్స కేంద్రానికి తరలించారు. అయితే, సుకులాల్ యాదవ్ సోదరుడు అంతకుముందే 108 అంబులెన్స్కు కాల్ చేసి సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని సిపిఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) చేసినప్పటికీ, సుకులాల్ యాదవ్ అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు.మృతునికి భార్య, ఒక్క కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కలరు. ఈమేరకు మృతిని భార్య ప్రతిమ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్ తెలిపారు.

## స్వయంభూ శివాలయానికి రూ. 2.31లక్షల విరాళం...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండలం,జానకంపేట్ గ్రామంలోని స్వయంభు లింగేశ్వర స్వామి నూతన ఆలయంలో కొత్తగా స్ఫటిక లింగాన్ని ప్రతిష్టించనున్నారు.ఈ లింగాన్ని ఏర్పాటు చేయడానికి పూలపల్లి వీరేశం,పూలపల్లి సురేష్ అనే గ్రామస్తులు ముందుకు వచ్చారు.ఈ లింగం కోసం వారు సుమారు రూ. 2.31లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా, వీరేశం, సురేష్, మరియు వారి కుటుంబ సభ్యులకు ఆస్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుతూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు వారిని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఉప్పు సురేష్, సంగారెడ్డి, నర్సింగ్ రావు, రాజేశ్వర్లతో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.కొత్త స్ఫటిక లింగం రాకతో ఆలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ చేకూరుతుందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ని కలిసిన పెంట్యాల

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పొద్దుటూరు గ్రామ సీనియర్ నాయకులు పెంట్యాల పుల్లయ్య , ప్రొద్దుటూరు గ్రామ నాయకులు గుర్రం రమేష్ కలిసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగినది .ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పెంట్యాల పుల్లయ్య కి ఎల్లవేళల అండగా ఉంటాము అని హామీ ఇవ్వడం జరిగినది . కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 'యాత్ర దానం - గిఫ్ట్ ఎ బస్ ట్రావెల్' పథకం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడం, ప్రయాణికులకు విభిన్నమైన సేవలను అందించడం దిశగా పలు వినూర్చ చర్యలు చేపడుతున్నది. ఈ క్రమంలో 27-08-2025 నుంచి కార్పొరేషన్ అంతటా టూర్ ప్యాకేజీలు ప్రారంభించబడిన సంగతి విదితమే. ప్రస్తుతం ఆ టూర్ ప్యాకేజీలను మరింత ప్రోత్సహించే దిశగా సంస్థ ఒక కొత్త పథకాన్ని "యాత్ర దానం గిఫ్ట్ ఏ బస్ ట్రావెల్" పేరుతో ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద కార్పోరేట్ సంస్థలు, ఎన్నారైలు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు, విద్యాసంస్థలు, సమాజ సేవా సంస్థలు, సంయుక్త కుటుంబాలు, వ్యక్తులు తదితరులు స్పాన్సర్షిప్ ద్వారా బస్సు యాత్రలను అందించవచ్చు. స్పాన్సర్ చేసిన యాత్రలు కింది వర్గాల కోసం నిర్వహించబడతాయి. ఇందులో భాగంగా కుటుంబ సభ్యులు, బంధువులు – సన్నిహితులు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, వికలాంగులు, ఇతర అర్హులైన వర్గాలు ఈ యాత్రలు తీర్థయాత్రలు, పర్యటనలు, విద్యా పర్యటనలు, వినోద యాత్రలు లేదా పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, స్మారక దీనాలు వంటి ప్రత్యేక సందర్భాలకు అందచేయవచ్చు. స్పాన్సర్లు చెల్లించిన మొత్తాన్ని కార్పొరేషన్ ప్రత్యేక ఖాతాలో జమ చేసి లబ్దిదారుల కోసం ఆర్టీసీ ద్వారా సమయానుకూలంగా ప్రత్యేక బస్సులు నడిపించబడతాయి. యాత్ర దానం – గిఫ్ట్ ఏ బస్ ట్రావెల్ పథకం ద్వారా సమాజంలోని నిరుపేదలు, అనాథలు, వృద్దులు, వికలాంగులు వంటి వర్గాలకు సాంఘిక ప్రయోజనం కలిగే విధంగా సార్ధకమైన యాత్రా అనుభవం కల్పించడమే సంస్థ ప్రధాన లక్ష్యం. ఇందులో బాగంగా సమీక్షా



సమావేశంలో తదితర అధికారులు, విలేజ్ బస్ ఆఫీసర్స్, నిజామాబాద్ డిపో మేనేజర్ లు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ యస్, మధుసూదన్ పాల్గొన్నారు. సమాచారం కోసం క్రింది ఫోన్ నంబర్ లకు సంప్రాధించాలన్నారు. నిజామాబాద్ డిపో –1 9959226016, నిజామాబాద్ డిపో – 2, 9959226017 కామారెడ్డి డిపో, 9959226018, ఆర్మూర్ డిపో – 9959226019, బాన్సువాడ డిపో – 9959226020,బోధన్ డిపో – 9959226001, నిజామాబాద్ బస్ స్టేషన్ మాస్టర్ – 9490410939 ఈ నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## అంజా గౌడ్ పత్రికల ద్వారా సమస్యలను వెలికితీసి వారధిగా ఉండేవారు

### స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్ధయ్య

### స్నేహ సొసైటీలో అన్నదానం, పండ్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

సీనియర్ జర్నలిస్టు పుట్ట అంజాగౌడ్ తన వృత్తిరీత్యా విధినిర్వహణలో భాగంగా పాత్రికేయునిగా పనిచేస్తూ సమస్యల పట్ల ప్రజలకు, అధికారులకు, నాయకులకు మధ్య వారధిగా ఉండేవారని స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూర్య సిద్ధయ్య అన్నారు. సీనియర్ జర్నలిస్టు అంజాగౌడ్ 7వ వర్థంతి సందర్భంగా ఆదివారం నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని స్నేహ సొసైటిలో మానసిక వికలాంగుల విద్యార్థులకు అన్నదానం, బిస్కెట్లు, సమోసాలు పంపిణీ చేశారు. అదేవిధంగా నగరంలోని బైపాస్ రోడ్డు, రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లో నిరాశ్రయులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య మాట్లాడుతూ అంజా గౌడ్ వర్ధంతి సందర్భంగా వికలాంగుల పిల్లలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. జర్నలిస్ట్ గా సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పత్రికల్లో ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారం చేసేవారన్నారు. పత్రికల ద్వారా సమస్యలను వెలికితీసి ప్రజలకు, అధికారులకు, నాయకులకు మధ్య వారధిగా ఉండేవారన్నారు. అంజాగాడ్ కుమారుడు కిషోర్ గౌడ్ మాట్లాడుతూ గత 7 సంవత్సరాలుగా తండ్రి వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజా గౌడ్ కుటుంబ సభ్యులు కిషోర్ గౌడ్, కిరణ్ గౌడ్, నరేంద్ర గౌడ్, బింగి శుభం, సిద్దు పవర్, రమేష్, సతీష్, లవన్ కుమార్, రాహుల్ తేజ తదితరులు పాల్గొన్నారు.





## "తల్లడిల్లి తనువు చాలించిన అనాధ వృద్ధుడు"

### అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

మానవత్వమా నీవేక్కడ.. ఈ ప్రశ్నకు సమాధానం వెత్తుకునే పరిస్థితి ఐనవాళ్ళు వద్దనుకున్నారో ఏమె వదిలేసి వెళ్లిపోయారో. అంత్యక్రియలకు నోచుకోక కోన్ని రోజులుగా ఆ శవం అలా ఉండిపోయింది. పురుగులు చీమలు పట్టి కుళ్ళిపోయింది. ప్రాణం వదిలే ఆ క్షణం ఆ వృద్దుడు ఎంతటి నరకయాతన పడ్డాడో ఏమె పాపం. చనిపోయాక కూడా ఎవరు చూడక ఐనవారు ఎవరు దగ్గర లేక ప్రాణం వదిలేసాడు. పాపం ఎవరు లేక ఎవరు రాకపోవటంతో ఇందల్వాయి ఎస్.ఐ ఆ అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించమని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థను కోరగా సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియ లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, కోశాధికారి జయదేవ్ వ్యాస్, నరేష్ రెడ్డి, ఇందల్వాయి పోలిస్ సిబ్బంది ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యం...

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలోని శివ సాయి కాలనీ ఇందూర్ మోడల్ పాఠశాల సమీపంలోని కాలువలో ఆదివారం ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైందని పట్టణ సీఐ నారాయణ తెలిపారు.మృతుని వద్ద లభించిన ఆధార్ కార్డ్ వివరాల ప్రకారం నిర్మల్ లక్ష్మణ్ వయసు 42, ఎడపల్లి మండలం, బ్రాహ్మణపల్లి గ్రామంగా గుర్తించినట్లు తెలిపారు.ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందినట్లు పేర్కొన్నారు.మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిఐ తెలిపారు.



## విజయ సాయిలో బాషా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



జాతీయ భాషా దినోత్సవం అయిన హిందీ దివాస్ ను శ్రీ విజయసాయి ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్డులు వర్ణమాల, పదబంధాల హిందీలో వారాలు, నెలలు, అంకెలు, ఆటలతో భాషా పరిజ్ఞానం, కథ, వాటిక, సంభాషణ, లేఖ, కవిత, దోహ, చౌపాయి, అవ్యయీభావ పదాలు వంటి అంశాలతో విద్యార్థులు చార్టులను ప్రదర్శించారు. హిందీ భాషా దినోత్సవంను ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ డా.ఎస్.కృష్ణమోహన్ మాట్లాడుతూ.. పిల్లల్లో భాషాభిరుచిని పెంపొందిస్తూ, ఆలోచనా జ్ఞానాన్ని అభివృద్ధి చేసే విధంగా విద్యార్డులను తీర్చిదిద్దినందుకు హిందీ విభాగం ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డి.ఆర్.డి, చక్రవర్తి, పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ సువర్చల, హింది ఉపాధ్యాయులు సతీష్ జోషి, జయశ్రీ, గంగాధర్, రేఖ, రజిత, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు, భారీ ర్యాలీ...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని ముస్లిం మైనారిటీలు ఎడపల్లి మండలంలో ఆదివారం మిలాద్–ఉన్–నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ చేపట్టారు. స్థానిక జామా మసీదుల నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. అనంతరం స్థానిక దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రవక్త గొప్ప బోధనలను, ఆశయాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం జరిపారు. ర్యాలీ ముగింపులో భాగంగా జామా మసీద్ ఆవరణలో అన్నదానం నిర్వహించారు.ర్యాలీలో పాల్గొన్న వారందరికీ షర్బత్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్సై ముత్యాల రమ నేతృత్వంలో పోలీసులు భద్రతా చర్యలను పర్యవేక్షించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
15-09-2025


# వరిని ఆశిస్తున్న ఎండాకు తెగులు...

**ఆందోళనలో రైతన్నలు...**

**సస్యరక్షణ చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తల సూచన...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఉమ్మడి జిల్లాలో వరి అధిక విస్తీర్ణంలో సాగవుతున్నది. వరి పంట ప్రస్తుతం చాలా చోట్ల పిలక దశలో ఉన్నది. ప్రస్తుత వాతావరణ పరిస్థితును బట్టి వరిపంటను ఎండాకు తెగులు అధికంగా ఆశిస్తున్నది.వానకాలం పంటలో సాధారణంగా చీడపీడలు ఆశించడంతో దిగుబడులు తగ్గి రైతులు ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉంది. సాధారణంగా ఈ తెగులు దీర్ఘకాలిక రకాలను వరి పంట దుబ్బుకట్టే దశలో...ముఖ్యంగా సన్నగింజ రకాల్లో ఆశిస్తుంది. ఆలస్యంగా నాట్లు వేసిన ప్రాంతాల్లో ఈ తెగులు ఆశించే అవకాశాలు ఎక్కువ. ఎండాకు తెగులు నివారణకు ఎలాంటి మందులు లేని కారణంగా లక్షణాలను తొలిదశలోనే గుర్తించి సమగ్ర యాజమాన్య చర్యలను పాటించి, పంట నష్టపోకుండా కాపాడుకోవడం ఉత్తమం. తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తలు పలు సూచనలు చేస్తున్నారు. ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి,మంగళ్ పహాడ్ గ్రామాల్లో వరి పంటకు ఎక్కువగా ఎండాకు తెగులు ఆశించి పంటంతా ఎండిపోతోందని రైతులు వాపోతున్నారు.

**ఎండాకు తెగులు లక్షణాలు...**

ఎండాకు తెగులు ఆశించినప్పుడు ఆకుమీద పసుపు రంగు నీటి మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా పైనుంచి కిందికి వ్యాప్తిస్తాయి.ఈ తెగులు సోకిన పంటను ఉదయం వేళ పరిశీలిస్తే ఆకుల నుంచి పచ్చని జిగురు పదార్థం పైకి వస్తుంది. ఈ పదార్థం సూర్యరశ్మికి గట్టిబడి చిన్న చిన్న ఉండలుగా మారి, గాలి వీచినప్పుడు ఆకు నుంచి నీటిలోకి, ఇతర మొక్కలకు, ప్రధాన పొలానికి వ్యాప్తిస్తుంది.వరిపైరు ఈనే దశలో తెగులు ఆశించట్లయితే ఆకుల్లో హరిత పదార్థం తగ్గడం ద్వారా వెన్నులు పాక్షికంగా మాత్రమే బయటికి వస్తాయి.అంతేకాకుండా గెలలు పాలు పోసుకోక తాలు గింజలుగా మారిపోతాయి.ఈ తెగులు లక్షణాలు కొంచెం పోషక పొలాలకు దగ్గరగా ఉంటాయి. చెట్ల నీడలో ఉన్న పంటలో ఈ తెగులు లక్షణాలను ఎక్కువ గమనించవచ్చు. రైతులు ఈ లక్షణాలను గమనించి వెంటనే శాస్త్రవేత్తలను సంప్రదించడం ఉత్తమం.గాలిలో తేమ అధిక శాతం ఉండడం, ఎడతెరిపి





లేకుండా చిరుజల్లులు కురవడం,అధిక వేగంతో గాలులు వీచే సమయంలో సగటు ఉష్ణోగ్రత 22 నుంచి 26 సెంటిగ్రేడ్ మధ్య ఉండడం ద్వారా ఈ తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం రైతులు సాగుచేస్తున్న దీర్ఘకాలిక, స్వల్పకాలిక సన్న, దొడ్డు రకాలకు బ్యాక్టీరియా, తెగుళ్లను తట్టుకునే శక్తి లేకపోవడంతో ఎండాకు తెగులు ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. రైతులు అధిక మోతాదులో నత్రజని ఎరువులను వినియోగించడం ద్వారా కూడా ఈ తెగులు ఎక్కువ ఆశిస్తుంది. ఎండాకు తెగులు ఎక్కువగా ఆగస్టు, సెప్టెంబర్ మాసంలో ఆశిస్తుంది. కావున పొలాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎండాకు తెగులు లక్షణాలు 5శాతం కన్నా ఎక్కువగా ఉంటే నత్రజని ఎరువును వేయడం నిలిపివేయాలి. సాగునీటి ద్వారా ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. కావున తెగులు ఆశించిన పొలం నుంచి ఇతర పొలాల్లోకి నీరు పారించవద్దు.పొటాష్ ఎరువును దమ్ములో, ఆఖరి దఫాగా ఎకరాకు 15కిలోలు విధిగా వేయాలి. ప్రతి సంవత్సరం ఈ తెగులు స్థానికంగా ఆశిస్తున్నట్లు గమనిస్తే.. ఆ ప్రాంతంలో ఈ తెగులును తట్టుకునే ఇట్రాస్ట్ సాంబా మసూరి రకాన్ని సాగుచేయాలి. తెగులు లక్షణాలు దుబ్బు కట్టే దశ నుంచి చిరుపొట్ట దశలో గమనించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములతోపాటు ప్లాంటామైసిన్ లేదా పోషామైసిన్ 0.4 గ్రాములు లీటరు నీటితో కలిపి పిచికారీ చేస్తే తెగులు వ్యాప్తిని నియంత్రించవచ్చు.ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు అందుబాటులో లేవని, రైతులు సమగ్ర ఎరువుల యాజమాన్యంతోపాటు ముందస్తుగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఎండాకు తెగులు నివారణ కోసం రైతులు మందుల కోసం చూడకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. పొలంలో ఎండాకు తెగులు లక్షణాలను గుర్తించిన వెంటనే దగ్గరలో ఉన్న శాస్త్రవేత్తలను సంప్రదించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రైతులు ఎండాకు తెగులు విషయంలో జాగ్రత్తలు పాటించాలి.

**విజయ్‌కుమార్, కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త**

## బీర్కూర్ సహకార సంఘం ఇన్‌చార్జి అధ్యక్షుని తొలగింపు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ




బీర్కూర్ సహకార సంఘం ఇన్‌చార్జి అధ్యక్షుడు రాధాకృష్ణను జిల్లా డిసిఓ కార్యాలయం తొలగించినట్లు సమాచారం. గతంలో అధ్యక్షుడు గాంధీ రాజీనామా చేయడంతో వైస్‌చైర్మన్‌గా ఉన్న రాధాకృష్ణను ఇన్‌చార్జి అధ్యక్షుడిగా నియమించారు. అయితే ఆయన సహకార సంఘం నుంచి అప్పుగా తీసుకున్న రూ.1.20 లక్షల ఎరువుల బకాయిలు వడ్డీతో సహా ఇప్పటికీ చెల్లించకపోవడంతో, అనేక సార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. రాధాకృష్ణ స్థానంలో ఇంగురాములుకు తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది.

## దోమలు కుట్టేస్తున్నాయంటూ ఆందోళన

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో సీసీ రోడ్డు సమస్యపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాచకొండ అంజయ్య, గుదిది వెంకటేశ్వర్లు బజారుకు వేసిన సీసీ రోడ్డు నిబంధనలు పాటించకపోవడంతో చిన్న వానకే రోడ్డు మీద నీరు నిలిచిపోతోందని వారు వాపోయారు. వారం రోజుల పాటు నీరు ఎండకపోవడంతో దోమలు, ఈగలు, పురుగులు పెరిగి తీవ్ర దుర్వాసన వస్తోందని గ్రామస్థులు తెలిపారు. రోడ్డు మీద నీరు నిలవడం వల్ల నడవడానికే ఇబ్బంది కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు బయటకు వెళ్లే మార్గం చూపించాలంటూ అధికారులు, ప్రజాప్రతినిధులను గ్రామస్తులు కోరుతున్నారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి/బిక్కనూర్

కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో జిల్లా ఫోటోగ్రాఫర్ల కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 19, 20, 21 తేదీల్లో జరగనున్న ఫోటో ఎక్స్పో-2025 పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్, జిల్లా అధ్యక్షుడు అసం శ్రీనివాస్, కార్యదర్శి హరలే సురేష్, ఖజాంచి భూపాల్ రెడ్డి, గౌరవ సలహాదారు గంగాధర్ యాదవ్, ముఖ్య సలహాదారు ప్రభు, కుటుంబ భరోసా ఇన్‌చార్జి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. మండలాల పి.ఎస్.టిలు కూడా హాజరయ్యారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి వీరభద్ర ఫంక్షన్ హాల్ లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. బిక్కనూర్ లోని బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1989-1990 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఏకమయ్యారు. వేదిక ద్వారా వారు పరిచయాలు చేసుకున్నారు. చదువుకున్న రోజుల్లో చేసిన చిలిపి చేష్టలను గుర్తుచేసుకున్నారు. సమ్మేళనాన్ని పురస్కరించుకొని పాఠాలు బోధించిన గురువులను శాలువాతోసత్కరించారు.

## వడ్డెర సంఘంను బలోపేతం చేద్దాం

**ఐక్యంగా ఉంటేనే మన హక్కులు నెరవేరుతాయి**

**జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధం**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ అత్తాపూర్ లోని జాతీయ వడ్డెర సంఘం కార్యాలయంలో పలువురికి సంఘ బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రాలు అందజేసిన జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల శ్రీధర్ వారితోపాటు పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్ , జాతీయ గౌరవాధ్యక్షులు రూపాని లోకనాథం , జాతీయ కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య, జాతీయ యువజన అధ్యక్షులు వేముల భరత్ జాతీయ సహకార్యదర్శి పల్లపు రమేష్.అనంతరం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్ మాట్లాడుతూ జాతీయ వడ్డెర సంఘం ప్రతి వడ్డెర బిడ్డ కు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలని, ప్రతి వడ్డెరకు సామాజిక భద్రత కలిగించాలని, ఆర్థికం గా, రాజకీయం గా వడ్డేరులు ఎదగాలి అనే అంశాలపైన పోరాటం చేస్తుందని, ప్రభుత్వం నుండి ఇవన్నీ మన వడ్డెరలకు సమకూరాలంటే గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మనందరం సైతం మన వారిని చైతన్య పరుస్తూనే మన వడ్డెర ప్రజల పక్షానపోరాటం చేయాలని తెలియజేశారు. జాతీయ మహిళా సంఘం ఉపాధ్యక్షురాలుగా చెంబేటి విజయలక్ష్మి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా వేముల భవాని, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలుగా మక్కల ధనలక్ష్మి, జాతీయ వడ్డెర సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా బోదాసు రవి, రాష్ట్ర కార్యదర్శిగా దేరంగుల రామచంద్రయ్య గార్లను నియమించడంజరిగింది.వీరితోపాటు క్షేత్రస్థాయి నిర్మాణంలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గం లోని చేవెళ్ల మొయినాబాద్ షాబాద్ మండల కమిటీలను కూడా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘంనాయకులు వరికుప్పలభాషయ్య, ముద్దాంగుల ఆంజనేయులు, జరుపటి రాజు, లాయర్ సాయి, వల్లపు గిరీష్, మక్కల శంకర్, షణ్ముఖ, వరికుప్పల సుధాకర్, పల్లపు శీను, వరికుప్పల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వధించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆత్మకూరి రవికుమార్ గౌడ్ -శ్రావణి కుమారుడుకి కమలాపురంలో జరిగిన అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వధించిన గ్రామ కాంగ్రెస్ కమిటీ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు, సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, నిమ్మతోట ముత్తయ్య, పర్చగాని సీతయ్య, వలపట్ల రమేష్, కాశీమాల అశోక్, మండే శ్రీను, తుపాకుల గురవయ్య, లింగం సత్యం తదితరులు పాల్గొని చిన్నారికి వారి ఆశీస్సులు అందించారు.

## గిరిజన బాలికల పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని గిరిజన బాలికల పాఠశాలలో మేరా యువభారత్ ఆధ్వర్యంలో హిందీ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ భారతదేశ అధికార భాషగా 1949 సెప్టెంబర్ 14న హిందీ భాషను ఏర్పాటు చేయడం జరిగింది . హిందీ భాషను మాట్లాడడం నేర్చుకుంటే భారతదేశం లోని అన్ని రాష్ట్రాలను తిరిగి రావచ్చు భారతీయ భాష హిందీ ప్రతి ఒక్కరూ మాట్లాడడం నేర్చుకోవాలి అన్నారు అనంతరం వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించింది విద్యార్థులకు తగిన బహుమతులను అందజేయడం జరిగింది. అనంతరం హిందీ బోధించే ఉపాధ్యాయురాలని సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయభారతి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## నిబంధనలను పాటించని హొటల్ మేనేజ్మెంట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి




**యుఎస్ఎఫ్ఐ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ నిబంధనలు పాటించని హొటల్ మేనేజ్మెంట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని యు ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలను పాటించని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ హొటల్ మేనేజ్మెంట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల వెలిసిన ప్రైవేటు హొటల్ మేనేజ్మెంట్ కళాశాలల యాజమాన్యాలు విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు కనీసం తరచుగా తనిఖీలు చేయకపోవడం బాధాకరం అన్నారు. అలాగే కొన్ని ప్రైవేట్ హొటల్ మేనేజ్మెంట్ కళాశాలలు జాతీయ హొటల్ నిర్వహణ, క్యాటరింగ్ టెక్నాలజీ కౌన్సిల్ లేదా రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి వారి అనుమతి తీసుకోకుండానే కళాశాలలో తరగతులు నిర్వహిస్తున్నారు. అలాగే కొన్ని హొటల్ మేనేజ్మెంట్ కళాశాలలో విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు విదేశాల్లో అత్యుత్తమైన హొటల్స్లో ఉపాధి కల్పిస్తామని మాయ మాటలు చెప్పి లక్షలకు లక్షలు తీసుకొని వారికి సరైన విద్యను అందించకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంలో పడి వేస్తున్నారని వీటితోపాటు మరికొందరు లేని సర్టిఫికెట్స్ ని సైతం మేము అందించి ఉద్యోగాలు కల్పిస్తామని, తర్వాత ఏదైనా జరిగితే తమకేమీ సంబంధం లేదన్నట్టు అగ్రిమెంటు చేసుకుంటున్నారని బాధిత విద్యార్థులు వాపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రవేటు హొటల్ మేనేజ్మెంట్ కళాశాల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షులు వేణు, నాయకులు విశాల్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
15-09-2025
7

# ఉప్పరపల్లి మత్స్యపారిశ్రామిక శాఖ నూతన కమిటీ ఎన్నిక



**వర్ధన్నపేట,సెప్టెంబర్14,టైమ్స్ఆఫ్ వార్త:**
ఉప్పరపల్లి మత్స్యపారిశ్రామిక శాఖ నూతన కమిటీని ఆదివారం ముదిరాజ్ కుల సంఘం సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులుగా అధ్యక్షులు శాగంటి నర్సయ్య, ఉపాధ్యక్షులు చెల్కలపెల్లి సంతోష్, కార్యదర్శి చెల్కలపెల్లి సంపత్, కమిటీ సభ్యులు శాగంటి యాకయ్య, సల్ల అశోక్, బోల్లు యాకయ్య, శాగంటి మాధవులు, సల్ల సురేష్, దువ్వ బలరాం లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పిట్టల భాస్కర్, ఉపాధ్యక్షుడు చెల్కలపెల్లి అనిల్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ... ముదిరాజ్ లు ఐకమత్యంతో కలిసి ఉంటూ రాబోవు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి, మన సత్తా చాటాలని పిలునిచ్చారు. అనంతరం నూతన అధ్యక్షుడు నర్సయ్య మాట్లాడుతూ.. ఉప్పరపల్లి మత్స్యశాఖ సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనను అధ్యక్షుగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కమిటీ సభ్యులు అధ్యక్షుడు చెల్కలపెల్లి అనిల్, ఉపాధ్యక్షుడు సల్ల అశోక్, శాగంటి నర్సయ్య, సభ్యులు శాగంటి మాధవులు, బొల్లు యాకయ్య, సల్ల సారయ్య, చెల్కలపెల్లి యాకయ్య, చెల్కలపెల్లి దర్గయ్య, చెల్కలపెల్లి యాదగిరి, ముదిరాజ్ కుల పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ జూనియర్ కళాశాలకు 30 వేల ప్రొజెక్టర్ అందజేత..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు హైదరాబాద్ సిఐ లు చతుర్వేది అభినవ, సంజీవ్, నిజాంబాద్ ఇన్స్పెక్టర్ సాజిద్ లు కలిసి 30 వేల విలువైన ప్రొజెక్టర్ను అందజేశారు. డిజిటల్ సదుపాయాలను వినియోగించి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరచాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షేక్ సలాం, ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ శివకుమార్, సిడిసి సభ్యులు, అధ్యాపకులు, పాల్గొన్నారు, విద్యార్థులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కుటుంబానికి పరామర్శ..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షుడు బండపల్లి శ్రీను తండ్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి కామారెడ్డి జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ సున్నం సాయిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల కోసం 4600 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## పెళ్లి పేరుతో మోసం..
## యువతి ఆత్మహత్యాయత్నం..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం గన్ పూర్ గ్రామానికి చెందిన స్వాతిని అదే మండలానికి చెందిన యాదగిరి పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడు. ఐదేళ్లు ప్రేమించుకొని సహజీవనం చేసిన తర్వాత యువకుని కుటుంబం కులం పేరుతో పెళ్లికి నిరాకరించింది. అవమానానికి గురైన స్వాతి యాదగిరి ఇంటి ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసింది. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 36 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్**
బిక్కనూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ గురువులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. 36 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థుల సమావేశం ఆనందభరిత వాతావరణంలో సాగింది.



## గిరిజన ఆశ్రమ విద్యార్థులను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుంది

### క్రీడా దుస్తులు వితరణ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**
నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గిరిజన ఆశ్రమ పాఠశాల సిరికొండ విద్యార్థులకు నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజి నరేష్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి క్రీడా దుస్తులను విద్యార్థులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాస్మోటిక్ చార్జీలు పెంచామన్నారు. నాణ్యమైన విద్యతోపాటు, నాణ్యమైన ఆహారం పెడుతున్నామని, ముఖ్యంగా శారీరక దృఢత్వం ఉండడానికి క్రీడల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్య వహించి రాష్ట్రానికి, జిల్లాకు, గిరిజన పాఠశాలకు, నిజామాబాద్ రూరల్ నియోజవర్గానికి పేరు తేవాలని అన్నారు. సిరికొండ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వివిధ స్పోర్ట్స్, గేమ్స్ రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గోపి, గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు భోజరాం, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, ఉపాధ్యాయులు సంజీవ్, ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్, రాజేశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కూనింటి ముత్యం రెడ్డికి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఘన నివాళులు



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కైలాస్నగర్లో ఆదివారం బ్రహ్మకుమారీస్ సెంటర్లో స్వర్గీయ కూనింటి ముత్యం రెడ్డి వర్థంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ముత్యం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముత్యం రెడ్డి కుమారుడు ధామోదర్ రెడ్డి చేస్తున్న కాంగ్రెస్ సేవలను ఆయన ప్రశంసించారు. ముత్యం రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## రిటైర్మెంట్ బెన్ఫిట్స్ను విడుదల చేయండి

**టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం**



మార్చి 2024 తర్వాత ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పదవి విరమణ అనంతరం వచ్చే బెన్ఫిట్స్ను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. జేఏసి సమావేశం ఆదివారం రిక్కాబజార్ హైస్కూల్లో సింగారపు జయరాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ పొందిన వారికి -రావాల్సిన రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కమిటేషన్, గ్రాట్యూటి, న్యూ శాలరీ, జిఐఎస్, ఈఎల్ ఎన్ క్యాష్మెంట్స్, పిఆర్సి ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రతినెల రూ.700 కోట్లు పెండింగ్ బిల్లులకు చెల్లిస్తుందని వాటిలో ఉద్యోగ విరమణ పొందిన వారికి ప్రత్యేక కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే దశల వారీగా ఆందోళనకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో అంబటి శాంతయ్య,గురు శంకర్నాథ్, లక్ష్మణరావు, హమీద్, నాగేంద్ర ప్రసాద్ ఏ వి ఆర్ అండ్ ఆచార్యులు, యుగంధర్, రాంచంద్రరావు, ఆదినారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం

**టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/భిక్కనూర్**



జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో మైనారిటీ ఫంక్షన్ హాల్లో ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం జరిగిందని ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు గయాజుద్దీన్, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ లు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని లేవని రక్తదానం పట్ల అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావాలన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన నీతి న్యాయం ధర్మం సమాజ సేవ అనే సూత్రాలను నిజ జీవితంలో పాటించి సన్మార్గంలో నడవాలన్నారు. సేవా మార్గంతోనే మానవ జీవితానికి సార్ధకత ఏర్పడుతుందన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు గయాజుద్దీన్ కమిటీ సభ్యులు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో 22 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యకులు ముక్రం, సయ్యద్ మీర్, అజీజ్ రెహమాన్, అహ్మద్ పాషా, కమిటీ సభ్యులు, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# లండన్‌లో వలస వ్యతిరేక భారీ ర్యాలీ



**లండన్ :** వలస వ్యతిరేక ప్రదర్శనతో బ్రిటన్ రాజధాని లండన్ నగరం హెూరెత్తింది. వలసవాదులకు వ్యతిరేకంగా లక్ష మందికి పైగా ప్రజలు శనివారం నగర వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. దేశంలో జరిగిన అతి పెద్ద మితవాదులు ప్రదర్శనల్లో ఇది కూడా ఒకటని పరిశీలకులు చెబుతున్నారు. కొందరు ప్రదర్శకులు పోలీసులతో ఘర్షణకు దిగడంతో 26 మంది అధికారులు గాయపడ్డారు. 'యునైట్ ది కింగ్‌డమ్' పేరిట జరిగిన ర్యాలీని అడ్డుకోవడానికి పోలీసులు ప్రయత్నించడంతో హింస చెలరేగింది. మరోవైపు వలసవాదులకు అనుకూలంగా సెంట్రల్ లండన్‌లోని వైట్ హాల్ వద్ద ఐదు వేల మంది గుమిగూడడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇమ్మిగ్రేషన్ వ్యతిరేక కార్యకర్త టామీ రాబిన్‌సన్ నేతృత్వంలో జరిగిన భారీ ర్యాలీలో 1,10,000 నుంచి 1,50,000 మంది వరకూ పాల్గొన్నారని, అంచనాలకు మించి జనం తరలి వచ్చారని లండన్ మెట్రోపాలిటన్ పోలీసులు తెలిపారు. వారిలో కొందరు హింసకు తెగబడ్డారని, ఫలితంగా నలుగురు అధికారులు తీవ్రంగా గాయపడ్డారని చెప్పారు. 'నిరసన తెలిపేందుకు తమకు ఉన్న హక్కును వినియోగించుకోవడానికి వారిలో చాలా మంది వచ్చారనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే వారిలో కొందరు హింసకు పాల్పడే ఉద్దేశంతోనే వచ్చారు' అని అసిస్టెంట్ కమిషనర్ మాట్ ట్విస్ట్ తెలిపారు. హింసకు పాల్పడిన పాతిక మందిని అరెస్ట్ చేశామని, అరెస్టులు కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు. పోలీస్ అధికారులపై దాడి చేసి గాయపరచడాన్ని హెూం శాఖ సహాయ మంత్రి షబానా మహమూద్ ఖండించారు.

TIMES OF VARTHA (15-09-2025)_times of varha main (13-2).qxd 9/15/2025 6:09 AM Page 8



# అభివృద్ధికి మరో పేరు ఎమ్మెల్యే అనిల్ కుమార్‌రెడ్డి

- అభివృద్ధి పథంలో భువనగిరి పట్టణం
- హెచ్ఎండిఏ నిధులతో వార్డు వార్డులో అభివృద్ధి పనులను చూడలేని పళ్ళున్న కబోదులు బిఆర్ఎస్ నేతలు
- ఫోటోలకు పరిమితమయ్యే నాయకులంకాదు..
- అభివృద్ధిపై బహిరంగ చర్చకు బిఆర్ఎస్ సిద్ధమా?
- భువనగిరి పట్టణ కాంగ్రెస్ నేతల సవాల్?



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వందల పరిషత్ ఛైర్మన్, కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో 56 కోట్ల హెచ్ ఎండిఏ నిధులతో గల్లి గల్లిలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, అభివృద్ధిని చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నేతలు కళ్ళు ఉన్న కబోదులుగా వ్యవహరిస్తూ ధర్నాలు చేయటం వారి అవివేకానికి నిదర్శనమని, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్లు, పోతశెట్టి వెంక టేశ్వర్లు, మరి జహంగీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు నిశితంగా విమర్శించారు. చిట్యాల ప్రజ్ఞాపూర్ రోడ్డు జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో ఉన్న విషయం తెలియని అవివేకులు బిఆర్ఎస్ నాయకులని వారు విమర్శిం చారు. పట్ల పరిధిలో కలిగి ఉన్న జగదగ్పూర్ చౌరస్తా నుండి పట్టణ శివారులోని రైల్వే బ్రిడ్జి వరకు కలిగి ఉన్న రహదారిపై అకాల భారీ వర్షాలకు గుంతలు పడి ఉన్నాయంటు ఆదివారం టిఆర్ఎస్ నాయకులు ధర్నాకు దిగారు. వారు ఈ సందర్భం గా కాంగ్రెస్‌పై, భువనగిరి పట్టణ అభివృద్ధి ప్రదాత కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనుల పై బి ఆర్ ఎస్ నాయకులు విమర్శలు చేయడంతో, పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారిపై గజమెత్తితో విమర్శల వర్షం కురిపించారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి దాని పది సంవత్సరాల లో ఇదే రోడ్లపై ఏర్పడ్డ గుంతలు వారికి కనిపించలేదా, కనిపిస్తే మరమ్మతులు ఎందుకు చేయలేదని వారు సూటిగా ప్రశ్నిం చారు. కనీసం ఈ రోడ్డు రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోని ఆర్ అండ్ బీ రోడ్డఆ? లేక జాతీయ రహదారులకు సంబంధించిన రోడ్రా అన్న విషయం తెలియని పరిస్థితులలో ధర్నాలు చేపట్ట టం వారి అవివేకానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ది కోసం, అనాలోచిత ఎన్నాళ్ళు తీసుకొని కాంగ్రెస్‌ని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని విమర్శించేందుకు ధర్నా కార్యక్రమాలు చేపట్టి ప్రజల ముందు అపహస్య పాలయ్యారని వారు దుయ్య పట్టారు. వారి పాలంలో చేపట్టి అర్ధాంతరంగా వదిలేసిన పనులను ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక నిధులను మంజూరు జయించి, రోడ్ల ఏర్పాట్లు, డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణాలు, చేపట్టుతో పట్టణ ప్రజల మండలాలను పొందుతున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ప్రజారాజక అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం అర్ధరహితమని నిశితంగా వారు విమర్శించారు. ఈ శాన్య రాష్ట్రాల నుండి ప్రజ్ఞాపూర్, జగదేపూర్ నుండి భువన గిరి ద్వారా విజయవాడ జాతీయ రహదారికి వెళ్లే వేలాది కంటైనర్లు భారీ లోడ్ వాహనాలు బిఆర్ఎస్ హయంలో ఈ రోడ్డు ద్వారా నడవడంతోనే ఈ రోడ్ అంతా గుంతల మయం అయిందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఇప్పటికైనా వారు జాతీయ రహదారుల సంస్థ కార్యాలయం ముందు ధర్నా చేయడం మరిచి, భువనగిరి జగదేవపూర్ బ్రిడ్జి, రోడ్ రోడ్డుపై పడిన గుంతలు మరమత్తు కోసం ఇప్పటికైనా వరంగల్లోని జాతీయ రహదారుల ప్రాజెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తే ఉచితమని కాంగ్రెస్ నాయకులు వారికి ఉచిత సలహా ఇచ్చారు, అది చేతకాకపోతే గూడూరు టోల్ గేట్ వద్ద కలిగిఉన్న వారి కార్యాలయం ముందు ఎలా చేస్తే వారు కల్పించుకొని గుంతలను పూడ్చే ఆస్కారం ఉందని వారు హితవు పలికారు. సమస్యను రాజకీయం చేయకుండా ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తే జాతీయ రహదారుల అధికారులతో మాట్లాడి రోడ్లపై పడిన సత్వరమే పూడ్చేందుకు చర్యలు చేపట్టడమే గాక ప్రమాదాల నివారణ కోసం ఎమ్మెల్యే కొమ్మ అనిల్ కుమార్ రెడ్డి చర్యలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారని మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు మరోమారు హితవు పలిక చురకలు అంటించారు. ఈ మీడి యా సమావేశంలో కాంగ్రెస్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, భువనగిరి మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, న్యాయవాది కుక్కదూవు సోమయ్య, మాజీ కౌన్సిలర్ వీరపక నరసింహ, కాంగ్రెస్ నాయకులు పడిగల ప్రదీప్, సాల్వేరు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

### మూడు సంవత్సరాల ముందే భువనగిరి, వలిగొండ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించిన మాజీ మున్సిపల్ చైర్మన్ పోతశెట్టి వెంకటేశ్వర్లు

### భువనగిరి నుండి కుంభం కీర్తి రెడ్డి

### వలిగొండ నుండి కుంభం అనిల్ కుమార్ రెడ్డి



కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన మున్సిపల్ మాజీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు

### 2028లో చోటు చేసుకునే డిలిమిటేషన్ కన్నా ముందే నియోజకవర్గాలను, అభ్యర్థులను ప్రకటించిన పోతున్న శెట్టి

ఆదివారం భువనగిరిలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పోతశెట్టి వెంకటేశ్వర్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేసి అందరికి విస్మయపరిచారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అంటే అభివృద్ధి అభివృద్ధి అంటే ఎమ్మెల్యే అంటూనే.. పార్లమెంట్ స్థానాల, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ జరగక ముందే, యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి, వలిగొండ నియోజకవర్గాలు అయితా యని, భువనగిరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అనిల్ కుమా ర్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డి, వలిగొండ నియోజకవర్గం నుండి భువనగిరి ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డి పోటీ చేసేం దుకు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. ఈ నియోజకవ ర్గాలు ఏర్పడాలంటే దేశంలో ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జనాభా సేకరణ జరుగుతుంది, 2021 లో జనాభా సేకరణకు విహతం కలిగిన విషయం తెలిసిందే. పార్లమెంట్ స్థానాలతో పాటు, అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడాలంటే పునర్విభజన ప్రక్రియ తోపాటు, జనాభా లెక్కల జనగణనను కేంద్ర ప్రభుత్వం నిర్వహించాల్సి ఉంటుంది, ఒకవేళ కేంద్రం సమర్థిస్తే 2026లో ప్రారంభమై 2028లో ముగుస్తుంది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు సెన్సెస్ ఇది విధానాలను విడుదల చేయాల్సింది. ఇటీవల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ తగిన సమయంలో జనగణన ప్రక్రియ నిర్వహిస్తామని, కేంద్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని ప్రకటిస్తుందని తెలిపిన విషయం తెలుస్తుంది. కాగా 2027,2028 నాటికి పూర్తి కాగానే నియోజకవర్గాల పున్నమిభజన కమిషన్ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆ దేశాల మేరకు విధి విధానాల మేర పూర్తి చేయాల్సి వస్తుంది. అంతేకాక కమిషన్ రాజకీయ పక్షాలు, ప్రజలతో మాట్లాడి బహుబలిక మార్పుల చేస్తుంది. 2021లో జరిగిన సర్వే ప్రకారం ఉమ్మడి నల్గొండ జిల్లా జనాభా 34,88,809 లక్షల్లో ఉండగా 12 అసెంబ్లీ నియోజకవర్గాల స్థానాలు టీ లిమిటేషన్ పరిధిలో కొత్త నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం సెన్సెస్ తో పాటు కులగరణ నిర్వహిస్తే డి లిమిటేషన్ ప్రక్రియ మొదలు కావచ్చు. కేంద్ర ప్రభు త్వం నోటిఫికేషన్ ఇస్తే దేశవ్యాప్త జనగణనలతో పాటు కులగణ నను 2027లో నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేస్తే ది లిమిటేషన్‌కు నియోజకవర్గాల పునర్విభజన చోటు చేసుకునే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కేంద్రం కరుణించకపోతే 2028 లో యధా విధిగా అసెంబ్లీ ఎన్నికలు జరగవచ్చునని ప్రజలు భావిస్తు న్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు ఏకంగా అభ్య ర్థులను ప్రకటించడం పట్ల విస్మయాన్ని గురవుతున్నారు?. జాతీయ రహదారుల ఆధ్వర్యంలో ఉన్న రోడ్లపై ఉన్న గుంత లు ఎవరు పోద్చు తారన్న విషయం తెలియని బిఆర్ఎస్ నాయకులు? స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకనే కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ అసత్య ఆరోపణలు స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి పట్టణ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో కాంగ్రెస్ పెద్దలు తెలపడం జరిగింది. మీరంతరం పట్టణ అభివృద్ధి కొరకు పాటుపడుతున్నారని అన్నారు జగదేపూర్ రోడ్డులో ఉన్న సమస్య గత పది సంవత్సరాల నుండి ఉందన్నారు. అయినప్పటికీ ఇట్టి సమస్యపై ఎమ్మెల్యే దృష్టి పెట్టి నేషనల్ హైవే వారితో మాట్లాడి బ్రిడ్జ్ కొరకు ఎస్టిమేట్ వేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఇట్టి నేషనల్ హైవే రోడ్డును రాష్ట్ర పరిధిలోకి తేవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరడం జరిగిందన్నారు. కేవలము పత్రికల్లో ఫోటోల కోసమే బి.ఆర్.ఎస్ వాళ్ళ ధర్నాలు చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన రీతిలో బి.ఆర్.ఎస్‌కి బుద్ధి చెబుతారని అన్నారు రోడ్డు పనులు గాని బ్రిడ్జి పనులు గాని తప్పకుండా ఎమ్మెల్యే హయాంలో కాంగ్రెస్ పూర్తి చేస్తుందన్నారు.

## ఐ.ఆర్.ఏ. తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బైరపాక మహేష్

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్14, టైమ్స్ఆఫ్ వార్త:



సమాజంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్ధంగా తమ పనులను వదిలిపెట్టుకొని ప్రజాసేవ కి అంకితమై సేవ చేస్తున్నవారు జర్నలిస్ట్ లు మాత్రమేనని ఆల్ ఇండియా రిపోర్టర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు శరత్ చంద్ర పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆలిండియా రిపోర్టర్ జాతీయ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికల్లో భాగంగా ఆల్ ఇండియా రిపోర్టర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా జనగామ జిల్లా జఫర్గడ్ మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన బైరపాక మహేష్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు శరత్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ... సమాజంలో అవినీతిపరులైన రాజకీయ నాయకుల, ప్రభుత్వ అధికారుల అవినీతి అక్రమాలను బటబయలు చేస్తూ, సామాన్యులకు అండగా నిరంతరం పోరాటం చేసే జర్నలిస్టులపై కొందరు అవినీతి అధికారులు బెదిరింపులకు పాల్పడడం, దాడులు చేయడం, అక్రమ కేసులలో ఇరికించడం అమానుషమన్నారు. అలాంటి బాధిత జర్నలిస్టులకు అందరికీ మా సంఘం అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు శరత్ చంద్ర, జాతీయ కమిటీకి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించినందుకు సంఘం బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు వెళ్తానన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## 26 మంది ప్రాణాలకంటే డబ్బే ఎక్కువైందా..? :అసదుద్దీన్ ఒవైసీ



పహల్గాం దాడి తర్వాత పాక్‌తో క్రికెట్ మ్యాచ్ ఎలా ఆడుతారని ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. మతాన్ని అడిగి మరీ 26 మందిని దారుణంగా కాల్చి చంపారని ఆయన గుర్తు చేశారు. ఆయన ఓ మీడియాతో మాట్లాడుతూ పాకిస్తాన్, భారత్ క్రికెట్ మ్యాచ్‌పై తీవ్రంగా స్పందించారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని చెప్పిన మోడీ మాటలను ఆయన గుర్తు చేశారు. క్రికెట్ మ్యాచ్ ఎలా జరుగుతుందో చెప్పాలని అసదుద్దీన్ ప్రధాని మోడీని నిలదీశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది అమాయక పౌరులు మరణించిన నేపథ్యంలో ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని ప్రతిపక్షాలు, బాధిత కుటుంబాలు డిమాండ్ చేసున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ 26 మంది పౌరుల ప్రాణాల కంటే డబ్బే ఎక్కువ విలువైందా? అని నిలదీశారు. దీనికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాకిస్థాన్‌తో అన్ని సంబంధాలు తెంచుకున్నప్పుడు, నీటి ఒప్పందాలు కూడా రద్దు చేసుకున్నప్పుడు క్రికెట్ మ్యాచ్ మాత్రం ఎందుకు ఆడుతున్నారని ప్రశ్నించారు. పహల్గాం బాధితులకు మోడీ ఏం సమాధానం చెబుతారని అన్నారు.

## ఎడపల్లిలో హజరత్ అబ్దుల్ షా ఉర్సుఉత్సవాలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని పాత గ్రామంలో హజరత్ అబ్దుల్ షా ఉర్సు శనివారం ప్రారంభమయింది.మొదటి రోజు ఉరుసు ఉత్సవాల్లో భాగంగా దర్గాకు గంధాలను రహీం అలీ, షేక్ లతీఫ్ అస్లాం ఖాద్రి సమర్పించారు. రెండవ రోజు కవ్వాలి నిర్వహణతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు నిర్వహించారు..ఈ ఉర్సును రెండు రోజులపాటు కొనసాగింది. మండల కేంద్రం శివారులోని సాటపూర్ గేట్ లోని ఇస్రా అలుల్ హక్ దర్గా ఉత్సవాలు నిర్వహించిన అనంతరం 15 రోజులకు ఎడపల్లిలో నిర్వహించడం ఆనవాయితీ.

## పాకిస్తాన్‌పై భారత్ అలవోక విజయం

### పాకిస్తాన్ 127/9, భారత్ 131/3

దుబాయ్ :



ఆసియా కప్‌లో భారత్ వరుసగా రెండో విజయం సాధించింది. ఆదివారం దుబారులో జరిగిన గ్రూప్-ఏ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై 7 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమ్ ఇండియా సూపర్4 బెర్త్ ఖాయం చేసుకుంది. 128 పరుగుల లక్ష్యాన్ని భారత్ 15.5 ఓవర్లలోనే ఛేదించింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (47 నాటౌట్, 37 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అజేయ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. ఓపెనర్లు అభిషేక్ శర్మ (31, 13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), శుభ్‌మన్ గిల్ (10, 7 బంతుల్లో 2 సిక్స్‌లు) ధనాధన్ ఆరంభాన్ని అందించారు. అభిషేక్ శర్మ నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో పాక్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. సూర్యకుమార్ యాదవ్, తెలుగు తేజం తిలక్ వర్మ (31, 31 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. పిచ్ నుంచి టర్న్ లభించగా.. స్పిన్నర్లపై భారీ షాట్లకు వెళ్లకుండా స్ట్రయిక్ రొటేషన్‌తో స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. ఆఖర్లో తిలక్ వర్మ నిష్క్రమించినా..శివం దూబె (10 నాటౌట్, 7 బంతుల్లో 1 సిక్స్) తోడుగా సూర్య లాంఛనం ముగించాడు. ఛేదనలో ఏ దశలోనూ భారత్‌పై పాకిస్తాన్ బౌలర్లు ఒత్తిడి తీసుకురాలేకపోయారు. పాక్ బౌలర్లలో సయీం అయుబ్ (3/35) మూడు వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు, టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులే చేసింది. భారత స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (3/18), అక్షర్ పటేల్ (2/18), వరుణ్ చక్రవర్తి (1/24) పాకిస్తాన్ బ్యాటర్లు చేతులెత్తేశారు. ఆ జట్టులో ఓపెనర్ ఫర్హాన్ (40, 44 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), టెయిలెండర్ షహీన్ షా అఫ్రిది (33 నాటౌట్, 16 బంతుల్లో 4 సిక్స్‌లు) రాణించారు. ఆఖర్లో షహీన్ మెరుపులతో పాకిస్తాన్ మూడంకెల స్కోరు దాటగలిగింది. భారత పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా (2/28), హార్దిక్ పాండ్య (1/34) సైతం వికెట్ల వేటలో ఆకట్టుకున్నారు. తొలుత బంతితో, ఛేదనలో బ్యాట్‌తో అద్భుత ప్రదర్శన చేసిన భారత్ మరో 25 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల తేడాతో అలవోక విజయం సాధించింది. భారత స్పిన్ ద్వయం కుల్‌దీప్, అక్షర్ పటేల్‌లు 8 ఓవర్లలో 36 పరుగులకే ఐదు వికెట్లు పడగొట్టడం మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చివేసింది.

## వెయ్యికి పైగా కాలేజీలు బంద్

మొదటి పేజీ తరువాయి)..

ఇస్తామంటూ బడ్జెట్‌లో కేటాయించిన రూ.1200 కోట్లు తక్షణం చెల్లించాలని, నిరుటి బకాయిలు డిసెంబరు-31 నాటికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కానీ దీనిపై వారికి కచ్చితమైన హామీ లభించలేదు. బంద్‌పై ఆదివారం హైదరాబాద్‌లోని జేఎన్ఏఎఫ్ఏయూలో అత్యవసరసర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, లా, మేనేజ్మెంట్ సహా అన్ని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల ప్రతినిధులూ కలిపి మొత్తం 760 మంది పాల్గొన్నారు. నోటీసు ఇచ్చినా ప్రభుత్వం నుంచి ఖచ్చితమైన హామీ లభించకపోవడంతో ముందుగా ప్రకటించిన విధంగా సోమవారం నుంచి నిరవధిక బంద్ చేయాలని సమావేశంలో తీర్మానించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా సోమవారం (సెప్టెంబరు 15) 'ఇంజినీర్స్‌డే'ను బ్లాక్ డేగా నిర్వహించనున్నట్టు ఇంజినీరింగ్ కాలేజీలు ప్రకటించాయి. ఈనెల 21, 22న 10 లక్షల మంది విద్యార్థులతో నగరంలో భారీ ధర్నా నిర్వహిస్తామని సమాఖ్య ప్రతినిధులు ప్రకటించారు. ఇప్పటికే కాలేజీలకు టోకెన్లు అందించిన రూ.1200 కోట్లు విడుదల చేయాలని, కిందటి సంవత్సరం బకాయిలను ఈ ఏడాదిలోపు విడుదల చేస్తామని హామీ ఇస్తే సమ్మె విరమిస్తామని ప్రకటించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999